

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్

సెల్ నెం. 9949010118

డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ



UNICAM SYSTEMS · CP PLUS · Panasonic · HIKVISION

Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 197 | ది. 11-10-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 197 | Date : 11-10-2025 | Saturday | Pages : 8 | Rs.1/-


## పోర్టులు... ఎయిర్ పోర్టులతో

# సర్వతోముఖాభివృద్ధి

- ఇథనాల్ ప్లాంట్లతో పర్యావరణానికి మేలు
- పశు పోషణతో పాడి రైతులకు ఆర్థికాభివృద్ధి
- విశ్వసముద్ర గ్రూప్ కు చెందిన వివిధ ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు









**నెల్లూరు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పోర్టులు, ఎయిర్ పోర్టులతో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూపునకు చెందిన వివిధ ప్రాజెక్టులను శుక్రవారం సీఎం ప్రారంభించారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి.. పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..”నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి. కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ , క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతున్నాయి. రాష్ట్ర ప్రగతిలో.. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం లేదు. సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. 150 టీఎంసీల నీళ్లు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయి. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతాం.” అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి... పర్యావరణం బాగుండాలి..** “ఏ ప్రాజెక్టులు చేపట్టినా... రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతోపాటు... పర్యావరణ హితంగా ఉండాలి. ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టింది. 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోంది. దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తోంది. దీని వల్ల రైతులకు మేలు జరుగుతోంది. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ విశ్వసముద్ర యాజమాన్యం దేశ ప్రగతికి తోడ్పడుతోంది. అలాగే పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయం. వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన గోవులను సంరక్షిస్తున్నారు. ఒంగోలు జాతి పశువులను సంరక్షించడంపై ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా.. శాస్త్రీయ పద్దతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పని చేస్తోంది. పవర్ ఆఫ్ బుల్ అనే విధానంలో విద్యుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ. ఈ విధానం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 5 కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే విధానంలో భాగమే పీ4. డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు చేయూత ఇవ్వడమనేది పీ4 విధానంలో ముఖ్యమైన అంశం.” అని ముఖ్యమంత్రి వివరించారు.

**భవిష్యత్తులో భారీ పెట్టుబడులు..** “విశాఖకు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. రూ.88 వేల కోట్లతో ఓ దేశచరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు. 2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుంది” అని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానానికి గౌరవం

- రాష్ట్ర పురోగతికి శాశ్వత దిశానిర్దేశం చేసిన విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు : మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానం పూర్తయిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక విజనరీ స్టేట్స్‌మన్, ఒక ప్రతిభావంతుడు శిల్పి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును ముందుగానే ఊహించి, ఆధునిక సాంకేతికతతో, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి విధానాలతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నాయకుడు ఆయన. ఐటి రంగం ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపిన దార్శనికుడు, రైతుకు సాంకేతికతను చేరువ చేసిన సంస్కర్త, యువతకు అవకాశాల ద్వారాలు తెరిచిన మార్గదర్శి చంద్రబాబు అని అన్నారు. ఏ రంగంలో చూసినా ఆయన దూరదృష్టి, కష్టపడే తీరు, పారదర్శక పాలనకు నిదర్శనం. స్మార్ట్ ఆంధ్రప్రదేశ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, ఈ-గవర్నెన్స్, వాటర్ మేనేజ్‌మెంట్, ఫార్మ్ టు మార్కెట్ లింకేజెస్ వంటి అంశాలను అమలుచేసి రాష్ట్రాన్ని ఆధునిక దిశగా నడిపించారు. ఆయన కలల అమరావతి రాజధాని ఆలోచన, గ్రామ సచివాలయాల భావన, రైతుల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన పథకాలు, ప్రజా కేంద్రిత ఆలోచనలకు ప్రతీకలు అని మంత్రి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయకత్వం వహించే ప్రతి కాలం, ప్రతి నిర్ణయం ప్రజల జీవితాల్లో ఒక సానుకూల మార్పును తీసుకువస్తుంది. ఆయనలో ఉన్న సూక్ష్మ దృష్టి, పట్టుదల, పరిపాలన నైపుణ్యం, ప్రజాసేవా తపన ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. దేశ స్థాయిలోనూ ఆయన చేసిన కృషి అనన్యసామాన్యం. అభివృద్ధి, నూతన ఆలోచనలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్న ఆయనకు ఈ రోజు మరొక మైలురాయి అని అన్నారు. ఆయన వంటి విజనరీ నాయకుడు మన రాష్ట్రానికి వరం. ఆయన పాలనలోనే ఆంధ్రప్రదేశ్ నిజమైన అర్థంలో సుజన పాలన, స్మార్ట్ రాష్ట్రం దిశగా పయనిస్తుంది అని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు మరెన్నో విజయాలు, సుదీర్ఘ ఆరోగ్యం లభించాలని, రాష్ట్ర ప్రజల సేవలో ఆయన తపన కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## రాష్ట్ర ఆయుష్ శాఖ కు కేంద్రం రూ. 166 కోట్లు విడుదల

- దర్మవరం, కాకినాడలలో కొత్తగా ఆయుర్వేద కళాశాలలు
- ఆయుష్ డిపార్ట్మెంట్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పీట
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్





**విజయవాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన ఆయుష్ శాఖ ను పటిష్ట పరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆయుష్ శాఖకు చెందిన పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్స్ స్టైఫండ్స్ పెంచినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఆత్మీయ సత్కారం చేశారు.. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశానికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆయుష్ శాఖను ఆదర్శంగా ఉంచేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం స్టైఫండ్ ను పెంచిందన్నారు. 2025-26 సంవత్సరానికి రాష్ట్ర ఆయుష్ శాఖ అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్రం రూ. 166 కోట్లు మంజూరు చేసిందన్నారు.. దర్మవరం, కాకినాడలో కొత్తగా ఆయుర్వేద కళాశాలలు మంజూరు చేశామన్నారు.. గత ప్రభుత్వం ఆయుష్ శాఖను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కేంద్రానికి పంపించాల్సిన నివేదికలను పంపక పోవడం వల్ల మూడు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ఆయుష్ శాఖకు కేటాయింపు జరగలేదన్నారు. ఎంతో ప్రాచీనమైన మన భారతీయ ఆయుష్, యునాని తదితర వైద్య విధానాలను సంరక్షించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. భావితరాలకు దీని విశిష్టతను తెలియపరిచే విధంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.. కేంద్ర ప్రభుత్వం కూడా దీనికి సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు.. ఆయుష్ ప్రాధాన్యతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుర్తించి దీనికి ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయుష్ లో భాగమైన యోగా, ప్రాణా యామం వంటి వాటికి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించారన్నారు.. రాష్ట్రంలో కొత్తగా ఆయుష్ శాఖకు చెందిన ఐదు ఆస్పత్రులను, మూడు కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.. ఆయుష్ వ్యవస్థని మరింత పటిష్టపరిచే విధంగా బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మొత్తం కలిపి 500 పోస్టుల నియామకాలు చేపట్టబోతున్నామన్నారు. విజయవాడ ఆయుర్వేద కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆయుర్వేద కళాశాలలు విశాఖపట్నం, కాకినాడ లలో మంజూరు చేయడం జరిగిందన్నారు.. గత ప్రభుత్వం పూర్తి గా ఆయుష్ శాఖను నిర్వీర్యం చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే మొదటి ఏడాది రూ. 83 కోట్లు, రెండో ఏడాది 166 కోట్లు మంజూరు చేశారన్నారు. గతంలో 2018 లో సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్ ఫర్ యోగా అండ్ నేచురోపతికి భూమిని కేటాయించగా, గత ప్రభుత్వం ఆ స్థలాన్ని వేరే యాక్టివిటీస్ కి ఇచ్చారని, అది కూడా నెరవేరలేదన్నారు. అంత ప్రతిష్టాత్మకమైన సంస్థను గత ప్రభుత్వం రాష్ట్రానికి రానివ్వకుండా చేసిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి ప్రాంతమైన ప్రత్తిపాడులో ఆ సంస్థకు భూమిని కేటాయించి, రాబోయే 2 సంవత్సర కాలంలో నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీనివల్ల ఆయుష్ లో అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి వచ్చి అధునాతనమైన పరిశోధనలు చేయడానికి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

## ఏపీ కల్తీ మద్యం కేసులో కీలక పరిణామం

### ఏ1 జనార్ధన్ రావు అరెస్ట్..!

**విజయవాడ ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** అన్నమయ్య జిల్లా ములకల చెరువు నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్ధన్ రావును గన్నవరం ఎయిర్‌పోర్టులో ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సౌత్ ఆఫ్రికా నుంచి విజయవాడ వచ్చిన జనార్ధన్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. గత నెల 24న సౌత్ ఆఫ్రికా వెళ్లిన జనార్ధన్ రావు ఇవాళ గన్నవరం ఎయిర్‌పోర్టుకు వచ్చారు. విజయవాడకు చెందిన జనార్ధన్ రావు సోదరుడు జగన్మోహన్ రావును పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ములకల చెరువు, ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం కేసులో జనార్ధన్ రావు ప్రధాన నిందితుడిగా ఉన్నారు. జనార్ధన్?రావు, అతని అనుచరుడు రాజు కలిసి ములకల చెరువు కనుగొండ ఆర్చి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు సంచరం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. ఆ దాడుల్లో రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ములకల చెరువులో తయారు చేసిన నకిలీ మద్యాన్ని విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన బాట్లింగ్ యూనిట్‌లో ప్రాసెసింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

### In the court of the I Additional civil judge (senior division) at Vijayawada

E.P. No. 101/2023 In O.S. No.157/2021

Between

Ele sree Lakshmi,
W/O Vinay Kumar,
Age: 32 years, R/O F.no: 101, sree Lakshmi enclave, salipeta, Poranki, penamaluru mandal, Krishna district

---------------- D.Hr

And

1. Ele Ranga Kumari,
W/O late Ram babu, age: 50 years
2. Ele Priyanka,
D/O Late Rambabu, age: 31 years,
1 and 2 are R/O's D.No: 9-141, salipeta, poranki, Penamaluru Mandal, Krishna District

----------------J.Dr's 1 and 2

**వేలం ప్రకటన**

పై నంబర్ E.P.లో లోక్అదాలత్ అవార్డు ది.26/6/2022 వ తేదిన PASS చేసిన షరతుల ప్రకారము, E.P. షెడ్యూల్ దాఖల ఆస్తిని ఇతరులకు sale చేసి, sale చేయగా వచ్చిన సొమ్మును ఉభయపార్టీలు వారు పంచుకొనుటకు అంగీకరించి లోక్అదాలత్ అవార్డులో షరతులు రికార్డుకాబడినవి.దరిమిల జె.డీ.ఆర్లు సహకరించనందున సదరు ఆస్తిని కోర్టుద్వారా sale చేసి సదరు సొమ్మును పంచుకోనుటకు E.P. దాఖలు చేయడం అయినది. ఈ నంబర్ E.P. లో, E.P. షెడ్యూల్ దాఖల ఆస్తిని పైకోర్టులో ది.3/11/2025వ తేదిన ఉదయం 10.30 గంటల నుండి బహిరంగ వేలం జరుపబడును. కావున ఆసక్తి ఉన్న పాటదారులు వేలంపాటలో పాల్గొని ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిని పాడుకొనవచ్చును.

**Schedule**

Krishna District, Kankipadu Sub-Registry area, Penamaluru Mandal, Poranki Village Panchayat area, Poranki Village, R.S. No: 328/1, an extent of AC. 1.50 cents was divided into plots out of that Plot no.5 an extent of 274.48 square yards house site, vide Registered Document bearing No. 2440/2012, dated 13-04-2012 being bounded by:

East: Plot No: 12
South: Plot No.6
West: 40 feet road
North: Plot No.4

డిక్రీ హోల్డర్ విలువ: రూ. 15,00,000/-
అమీన్ ఆస్తి అంచనా విలువ: రూ. 46,00,000/-

ఇట్లు :

**వి.వెంకట నాగరాజు, కూనల మణికుమార్,**
న్యాయవాదులు, విజయవాడ - 12
9246819246 / 9391340034

### ప్రకటన

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**

E. P. No.77/2024
in
O. S. No. 2/2021

Between:
కాడి వన హరిబాబు...
--------D.Hr
మరియు
చిట్టూరి అర్జునరావు...
--------J.Dr

To:
J.Dr : చిట్టూరి అర్జునరావు, S/o.పూర్ణ చంద్రరావు, R/o.డోర్ నెం. 7/SF, 242,243-1,వెంకటేశ్వర కాంప్లెక్స్, గొడుగు పేట, మచిలీపట్నం.

పై నెంబరు E.P. 77/2024 లో J. Dr అయిన మీకు నోటీసు నిమిత్తం ది 27.10.2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదారోజు న ఉదయం గం. 10.30ని. లకుపై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదాన్యాయవాది ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోనగలరు. లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)**

**O. S. A.శివకుమార్**
D.Hr తరపున న్యాయవాది
మచిలీపట్నం.

### దేవదాయ ధర్మదాయ శాఖ

**శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము, బంటుమిల్లి రోడ్, గుడివాడ**

**షాపుల టెండరు కం బహిరంగ వేలం పాట ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానంనకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 13-10-2025 సోమవారం సాయంత్రం 3:00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద శ్రీ తనిఖీదారు గారు మరియు దేవదాయశాఖ, గుడివాడ వారి సమక్షంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గారిచే లీజు పాటకు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపు నెం. | విస్తీర్ణం | షాపుకు ధరావతు | కాలపరిమితి |
|---|---|---|---|---|
| 1 | 7/148 | 12 X 8 | 10,000/- | ది. 01-9-2025 నుండి ది. 31-8-2028 అనగా 3 సంవత్సరములకు |

**కొన్ని ముఖ్యమైన షరతులు**

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలంపాటలో పాల్గొనుటకు దేవస్థానమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చు పాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తు పదార్థములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతోపాటు 1 లక్ష విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6. హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6 నెలలు అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దుపరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దె కాలపరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యిచ్చు నిర్ణయం. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగవేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించవలెను.

ఇట్లు

గుడివాడ
ది. 5-10-2025

సం. కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి

### దేవదాయ ధర్మదాయ శాఖ

**శ్రీ దేవరకొండ నాగన్నగారి సత్రం, బంటుమిల్లి రోడ్, గుడివాడ**

**షాపుల టెండరు కం బహిరంగ వేలం పాట ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, బంటుమిల్లి రోడ్‌లో గల శ్రీ దేవరకొండ నాగన్న గారి సత్రంనకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 13-10-2025 సోమవారం సాయంత్రం 3:30 గంటలకు సత్రం కార్యాలయంనందు శ్రీ తనిఖీదారు గారు మరియు దేవదాయశాఖ, గుడివాడ వారి సమక్షంలో సత్రం కార్యనిర్వహణాధికారి గారిచే లీజు పాటకు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపు నెం. | విస్తీర్ణం | షాపుకు ధరావతు | కాలపరిమితి |
|---|---|---|---|---|
| 1 | 7/120-3 | 12 X 6 | 10,000/- | ది. 01-10-2025 నుండి ది. 31-9-2028 అనగా 3 సంవత్సరములకు |

**కొన్ని ముఖ్యమైన షరతులు**

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలంపాటలో పాల్గొనుటకు సత్రమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చు పాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తు పదార్థములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతోపాటు 1 లక్ష విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6. హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6 నెలలు అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దుపరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దె కాలపరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యిచ్చు నిర్ణయం. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగవేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు సత్రం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించవలెను.

ఇట్లు

గుడివాడ
ది. 5-10-2025

సం. కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి

## ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ధర్నా



**కాకినాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ఫోరమ్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ కాకినాడ డిస్ట్రిక్ట్ తరపున చైర్మన్ (బిఎస్ఎన్ఎల్) పి మహేశ్వరరావు, కన్వీనర్ తురగా సూర్యారావు, ఫైనాన్స్ కార్యదర్శి (రాష్ట్రీయ సంచార్ నిగమ్ బిఎస్ఎన్ఎల్) డిఎల్ఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో శుక్రవారం న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగు ధర్నాకు మద్దతుగా వాలిడేషన్ చట్టం రద్దు 8వ వేతన సంఘం సిఫార్సులు అందరి పెన్షనర్స్కు వర్తింపచేయాలని, డిమాండ్స్ అమలుచేయాలని కోరారు. కాకినాడ ప్రధాన తపాలా కార్యాలయం, బిఎస్ఎన్ఎల్ గేటు వద్ద ధర్నా నిర్వహించారు. హెడ్ పోస్ట్ ఆఫీస్ నుండి కాకినాడ టెలిఫోన్ ఎక్స్చేంజ్ వద్ద డిమాండ్స్ అమలు చేయాలని ధర్నా చేశారు. ఈ కార్యక్రమములో ఆల్ పెన్షనర్స్ సంఘం నాయకులు జివి లక్ష్మీనారాయణ, డి మాణిక్యాలరావు, సిహెచ్ రామారావు, ఎం కూర్మారావు, ఎన్ త్రినాధరావు, ఎన్ భాస్కరరావు, దేగల వీరభద్రరావు, సిహెచ్విజె మున్నేశ్వరరావు, బీఎస్ఎన్ఎల్ తరపున సురేష్ రెడ్డి, ఏం శ్రీరామ మూర్తి, ఎస్కె బాబ్జి, బాబూరావు, హుస్సేన్, ఎన్ అప్పారావు, సుభాన్, కొప్పిశెట్టి సత్యనారాయణ, ఏపీ ఆర్పిఎ కాకినాడ జిల్లా అధ్యక్షులు జిఎస్ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన జేసిగా అపూర్వ భరత్



**కాకినాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా నూతన జాయింట్ కలెక్టరుగా అపూర్వ భరత్ ఐఏఎస్ నియమితులయ్యారు. ప్రస్తుతం కాకినాడ జిల్లా జేసీగా ఉన్న రాహుల్ మీనా రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు. ఈ స్థానంలో ప్రస్తుతం ఎటపాక సబ్ కలెక్టర్ గా ఉన్న అపూర్వ భరత్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అపూర్వ భరత్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## రూ.ఏడు కోట్లతో రహదారుల పునర్నిర్మాణం -టిడిపి నాయకులు హర్షం



**రౌతులపూడి,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం టిడిపి అధ్యక్షులు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ములగపూడి గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయా గ్రామ టిడిపి నాయకులు పాల్గొని తమ తమ సందేశాన్ని మీడియ కి తెలుపుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకై ముఖ్యమంత్రి కూటమి ప్రభుత్వం ప్రోత్సాలంతో ప్రత్తిపాడు నియోజకవర్గ వరుపుల సత్య ప్రభ ఆదేశాల మేరకు బలరామపురం నుండి లచ్చిరెడ్డి పాలెం మీదుగా ఎస్ అగ్రహారం వరకు రూ. 3 కోట్ల 40లక్షలు అలాగే రౌతులపూడి శివాలయం నుండి శంఖవరం వరకు రూ.కోట్ల 40 లక్షలతో రహదారులు మరమ్మత్తుల కొరకు వాటి పునర్నిర్మాణానికి ఏడు కోట్ల రూపాయలను ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని కొద్ది రోజుల్లోనే ఈ రహదారి అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని టిడిపి అధ్యక్షులు తమరాల సత్యనారాయణ బృందం పేర్కొంది ఈ కార్యక్రమానికి కో-ఆపరేటివ్ ప్రెసిడెంట్ ఫైల్ పైడ్రాజు ఎంపీపీ రాజ్యలక్ష్మి,మాజీ ఎంపీపీ యిటంశెట్టి సూర్య భాస్కర్ సత్రం చైర్మన్ సోమరౌతు మౌళి, ఎస్ రవి, సామన రమణ, రాజవరం రాజబాబు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

## ఉడతా అప్పారావుకు పలువురు పరామర్శ..



**కిర్లంపూడి,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** సీనియర్ పాత్రికేయులు,దిగ కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉడతా అప్పారావుకు పలువురు పరామర్శించారు.అప్పారావు మాతృమూర్తి ఉడతా నూకాలమ్మ బుధవారం కాకినాడ ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అకస్మిక మృతి చెందారు.విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు, అప్పారావు స్వగృహానికి వెళ్లి నూకాలమ్మ భౌతికాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అప్పారావు కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. అప్పారావు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు తోట వరుణ్, కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు కుర్ల చిన్నబాబు,టీడీపీ సీనియర్ నాయకులు తూము కుమార్,గుడాల రాంబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ వైయస్సార్కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం,పెద్దాపురం మాజీ జడ్పిటిసి బంగారు కృష్ణ,కొడేల నల్లబ్బాయి,కపిలవాయి సూరిబాబు,ఆడారి నానాజీ లక్కోజు కోటి సీనియర్ పాత్రికేయులు పెనగంటి గోవింద్,తోపాటు పలువురు పాత్రికేయులు,అధికసంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి సభలకు అనుమతి తప్పనిసరి-ఎస్సై అర్జున్



**పెనుగంచిప్రోలు, అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల పరిధిలో సభను ఏర్పాటు చేసుకోవాలి అంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ అర్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం లేకుండా ఉండేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్, మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎస్.వి. రాజశేఖర బాబు ఆదేశాల మేరకు, అక్టోబరు 10 నుంచి జనవరి 9 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. ఈ సమయంలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసనలు, ధర్నాలు నిర్వహించుకునేందుకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకో వాలి. ఆజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ స్పష్టం చేశారు.

## అన్న ప్రసాద వితరణ పరమావధిగా తరిస్తున్న బ్రాహ్మణ కుటుంబం





దంటగుంట్ల గ్రామంలో బిక్ష స్వీకరిస్తున్న అయ్యప్ప స్వాములు

**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం దంటగుంట్ల గ్రామం నందు గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్విరామముగా అవిశ్రాంతమగా ఒక రోజుకు 300 నుండి 400 మంది అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేస్తున్నటువంటి బ్రాహ్మణ కుటుంబం. శ్రీమాన్ సామవేదం శ్రీనివాస శర్మ వారి ధర్మపత్ని శివ కుమారి మరియు కుటుంబ సభ్యులు దంటగుంట్ల గ్రామం నందు ప్రతి సంవత్సరము అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్నటువంటి స్వాములకు మరియు భక్తులకు రోజుకు 400 మందికి భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ ఆ సేవలో తరిస్తూ ఉన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు ఎవరికి చేతనైన సహకారం వారు చేస్తూ ఉంటారు. ఒక్కొక్క రోజు దాతలు లేనటువంటి రోజు కూడా ఇది నిర్విరామంగా జరిపించడానికి శ్రీనివాస శర్మ దంపతులు కంకణం గట్టుకొని కొనసాగిస్తూ ఉన్నారు. ఈ సేవలో ఎంతో గొప్ప ఆనందం ఉన్నదని ఇలా చేయటం వల్ల వారి కుటుంబం అంతా కూడా ఆనందంగా ఉన్నదని భగవంతుడు ఇచ్చినంతవరకు ఇది ఒక మహా యజ్ఞంలా కొనసాగిస్తామని శ్రీమతి శివ కుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు కూడా ముందుకు వచ్చి కూరగాయలు, బియ్యం, పచారీ సరుకులు, ఎవరి శక్తి మేరకు వారు అందజేస్తూ ఉంటారు. అక్టోబర్ మూడో తారీకు నుండి 41 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా భగవంతుని అనుగ్రహం వల్ల చేయగలుగుతున్నామని, హనుమాన్ జంక్షన్, కానుమోలు, రంగయ్య అప్పారావుపేట, కాకులపాడు లక్ష్మీపురం ఓగిరాల, గ్రామాల నుండి కూడా ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి అయ్యప్పలు పెద్ద సంఖ్యలో వస్తూ ఉంటారని తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఈ విధంగా అయ్యప్ప స్వాములకు 41 రోజులపాటు (తదియారాధన) అన్నప్రసాద భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం మాకు ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని, పరమార్ధాన్ని కలగజేస్తుందని శ్రీనివాస శర్మ దంపతులు తెలియజేశారు. అన్న ప్రసాద కైకరియాని స్వీకరించినటువంటి అయ్యప్ప స్వాములు కూడా ఈ కార్యక్రమాన్ని ఒక బ్రాహ్మణ కుటుంబం పూనుకొని చేయడం ,అంత పెద్ద ఎత్తున నిర్వహించడం చాలా కష్టమైన కార్యక్రమమని అయినా కూడా వారు ఆ కష్టంలో ఆనందాన్ని పొందుతూ ఈ కార్యక్రమాన్ని గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్విరామముగా నిర్వహిస్తున్నారని వారికి ఆ భగవంతుడు ఎల్లవేళలా ఆయురారోగ్య భోగభాగ్యాలు కలగజేయాలని ఇదేవిధంగా అయ్యప్ప సేవలో వారి దంపతులు వారి కుటుంబము తరించాలని కోరుకొన్నారు.

## మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ ని ఆవిష్కరించిన ఎఫ్ఒజీఎస్ఐ

### -రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డా.వైఅనురాగమయి, డా.కె.గీతాశ్రీ



**కాకినాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలను ప్రపంచ రొమ్ము కాన్సర్ అవగాహనా నెలగా పురస్కరించుకొని, మెడికవర్ హాస్పిటల్స్ , కాకినాడ నందు ఒక నెలపాటు ఉచిత బ్రెస్టు, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డా.వై.అనురాగమయి, స్టేట్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ పోస్టరును ఆవిష్కరించారు, ఉభయ గోదావరి జిల్లాల్లోని ప్రజలకు రోగ నిరోధక ఆరోగ్య సేవలను విస్తరించడంలో మెడికవర్ హాస్పిటల్స్ తీసుకుంటున్న బాధ్యతను అభినందించారు. మహిళల్లో క్యాన్సర్ మరణాలను తగ్గించడానికి ప్రారంభ దశలో గుర్తించడం, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం, సమయానికి వైద్య చికిత్స పొందడం ఎంత ముఖ్యమో ఆమె వివరించారు. డా.కె. గీతాశ్రీ, స్టేట్ సెక్రెటరీ మాట్లాడుతూ క్యాన్సర్ నియంత్రణకు అవగాహన, సులభంగా లభ్యమయ్యే వైద్య సేవలు అత్యంత ప్రాధాన్యం కలవని తెలిపారు.మహిళలు తమ ఆరోగ్య విషయమై చురుకైన భాగస్వామ్యం తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ సెంటర్ హెడ్ శుభాకర రావు మాట్లాడుతూ "భారతదేశంలో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళకు బ్రెస్టు క్యాన్సర్ నిర్ధారణ అవుతోంది. అలాగే సర్వైకల్ క్యాన్సర్ అత్యంత నివారించగల క్యాన్సర్లలో ఒకటి. ప్రారంభదశలో గుర్తిస్తే ఈ రెండూ పూర్తిగా నయం చేయవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా మేము 30 ఏళ్లకు పైబడిన మహిళలను క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకునేలా ప్రోత్సహించాలనే లక్ష్యంతో ముందుకొస్తున్నాం అని ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

## గోగినేని శివరామకృష్ణ కు ఘనంగా నివాళులు

### -అంతిమయాత్రలో పాల్గొన్న అభిమానులు





**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలంలోని సీనియర్ టిడిపి నేత కృష్ణాజిల్లా తెలుగు యువత మాజీ ప్రచార కార్యదర్శి గోగినేని శివరామకృష్ణ అస్వస్థతకు గురై మృతి చెందారు.కుటుంబసభ్యులు ఆయన అంత్యక్రియలను అంపాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా గోగినేని శివరామకృష్ణ పార్థీవదేహాన్ని ప్రభుత్వ విప్,గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు యార్లగడ్డ సతీష్ బాబు , బాపులపాడు మండల టిడిపి అధ్యక్షుడు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు,రాష్ట్ర టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు చిరుమామిళ్ళ సూర్యం,వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమావరప్రసాద్, వేగిరెడ్డి పాపారావు,వీరమాచినేని సత్యప్రసాద్, వీరమాచినేని బుజ్జి , కడగల శ్రీనివాసరావు తదితరులు సందర్శించి పూలమాలలు వేసి, తెలుగుదేశం జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోగినేని శివరామకృష్ణ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ,1989 లోనే తెలుగు యువత నాయకులుగా బాపులపాడు మండలంలో టిడిపి అభివృద్ధికి గోగినేని శివరామకృష్ణ విశేషంగా కృషి చేశారని అన్నారు. ఈ అంతిమ యాత్ర లో పలువురు జర్నలిస్టులు , మిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గ పెడన తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ప్రజలు నాయకుల నుండి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం నాడు అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి సమస్యను వెంటనే పరిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నాము. ప్రతిరోజు ప్రజల మధ్య అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష, అలాగే పెడన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా లక్ష్యంఅన్నారు అయితే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు. దీని వలన మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రజల నుండి పెద్ద ఎత్తున రోడ్లు డ్రైన్లు స్ట్రీట్ లైట్లు మంచినీటి సమస్యలు పరిష్కరించమని ప్రజల పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారు. వాటిన్నిటి పరిశీలించి అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ప్రముఖ కలంకారీ వ్యాపారస్తులు బళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన రవాణా శాఖ విశ్రాంత ఉద్యోగి ఎం చిన్నారావు

### -కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం ఘన నివాళులు



**ప్రత్తిపాడు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం మానవతా దృక్పథంతో సేవ చేయడమే లక్ష్యంగా ఎంసిఆర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని రవాణా శాఖ విశ్రాంత ఉద్యోగి మిద్దెం చిన్నారావు మీడియాకు తెలిపారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం నిర్మించిన షెల్టర్ వద్ద ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఘన నివాళులు అర్పించి చిన్నారావు సతీమణి మిద్దెం లక్ష్మీ,కుమార్తె వీర వెంకటలక్ష్మి,అల్లుడు విద్యా సాగర్,కుటుంబ సభ్యులు పద్మ,అభి,కుట్టి, అప్పికొండ వీరబాబు తదితరులు వృద్ధులకు,వికలాంగులకు, బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారావు మీడియాతో మాట్లాడుతూ వృత్తి రీత్యా కాకినాడలో స్థిరపడిన తాను పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామానికి ఏదొక సేవ చేయాలనే తపనతో ప్రత్తిపాడుకి మకాం మార్చి నిరాశ్రయులకి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం మున్ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని చిన్నారావు మీడియాకి తెలిపారు.

## ప్రారంభం కాకముందే శిథిలావస్థకు చేరిన హెల్త్ కమ్యూనిటీ భవన్



**తిరువూరు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** తిరువూరు చైర్మన్ కొలికి పోగు నిర్మల అధ్యక్షతన మున్సిపల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానికఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు ఎజెండాలో పొందుపరిచిన అంశాల పై చర్చ జరుగుతుండగా దానిలో ఎన్ఎస్సి కాలనీలో నిర్మించిన ప్రాథమిక హెల్త్ సెంటర్ ప్రస్తావన రాగానే వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తపరిచారు ప్రారంభోత్సవం కాకముందే హెల్త్ సెంటర్ శిధిలావస్థలో ఉంది దాని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు మీరు మా దృష్టికి తీసుకువచ్చిన అంశంపై చర్చించి సదర్ కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకుంటాము అవసరమైతే అతని వద్ద నుండి డబ్బులు వసూలు చేసి హెల్త్ సెంటర్ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో తెస్తాం ఎంతటి వారినైనా అవినీతికి పాల్పడితే వదిలేది లేదు ఎమ్మెల్యే కౌన్సిల్ సభ్యులకు తెలిపారు

## బాణసంచా తయారీ కేంద్రాలు తనిఖీ



**కాకినాడ రూరల్,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** దీపావళి పండుగ సందర్భంగా ప్రజల భద్రత,చట్టసమ్మతమైన విధానాలు పాటించబడుతున్నాయో లేదో నిర్ధారించేందుకు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎమ్. వీరబాబు బృందంతో కలిసి, ఇంద్రపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని గంగానాపల్లి,కొవ్వూరు గ్రామాలలో ఉన్న ఫైర్ క్రాకర్స్ తయారీ యూనిట్లు తనిఖీ చేయడం జరిగింది.యూనిట్ల వద్ద అందుబాటులో ఉన్న ఫైర్ సేఫ్టీ కిట్లు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. అలాగే, అవి పనిచేసే స్థితిలో ఉన్నాయో లేదో కూడా తనిఖీ చేశారు. అదనంగా, ఫైర్ క్రాకర్స్ తయారీదారులు, యజమానులకు చట్టపరమైన నిబంధనలు,భద్రతా ప్రమాణాలు, అనుసరించవలసిన జాగ్రత్తల గురించి సూచనలు అందజేశారు.

## రాష్ట్రంలోనే నంబర్ వన్ స్కూల్ బ్లాసమ్స్ బిజీ బడ్స్ ప్రెస్కూల్ - కన్య



**మచిలీపట్నం,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** స్థానిక మచిలీపట్నంలొని బ్లోసంస్ బిజీ బర్డ్స్ ప్రి స్కూల్ వ్యవస్థాపకురాలు కన్య మిడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ... గత 18 సంవత్సరాల నుంచి మచిలీపట్నంలో బ్లోసం బిజీ బర్డ్స్ ప్రి స్కూల్ దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందని నేడు రాష్ట్రంలోనే నంబర్ వన్ స్కూల్ గా అభివృద్ధి చేశామని తెలిపారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ ప్రిన్సిపాల్స్ కాన్ఫిడరేషన్ ఆఫ్ క్వాలిటీ ఇన్ ఏర్లి చైల్డ్ ఉడ్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన ఎర్లీ చైల్డహుడ్ ఎడ్యుకేషన్.ఎక్సలెన్స్ అవార్డు కోసం దేశం మొత్తం మీద 33,000 ప్రీస్కూల్స్ పోటీ చేయగా, మా బ్లోసం బిజీ బర్డ్స్ ప్రి స్కూల్ ఎన్నిక అయినందుకు సంతోషంగా ఉంది అని అన్నారు.188 రకాల ప్రశ్నలు కి పోటీ నిర్వహించారని,వాటిలో గెలుపొందడం ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే మా స్కూల్ కరికులం ఎంబియన్స్,హొలిస్టిక్ డెవలప్మెంట్ సేఫ్టీ అండ్ హైజిన్ పేరెంట్స్తో కలుపుగోలు లాంటి అంశాలలో ప్రత్యేకమైన గుర్తింపుపొందింది అని అన్నారు. ఈ నెల 5 వ తేదీన డిల్లీ లో అవార్డ్,బెస్ట్ ప్రి స్కూల్ బ్యాడ్జ్ తీసుకున్నామని, ఈ అచివమెంట్ కి ప్రోత్సహించిన పేరెంట్స్ మరియు మా ఫ్యామిలీ మెంబర్స్ కి అలాగే స్టాఫ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పెడనలో ఎలక్ట్రానిక్ ఉత్సవ్ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్



**పెడన,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పెడన పట్టణం వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థన మందిరంలో శుక్రవారం నిర్వహించిన ఎలక్ట్రానిక్ ఉత్సవ్ & సూపర్ జీ ఎస్ టి సూపర్ సేవింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేద ప్రజలు మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన సూపర్ గిఫ్ట్ సూపర్ జీ ఎస్ టి సూపర్ సేవింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవాలని ఆలోచనతో సూపర్ జీ ఎస్ టి సూపర్ సేవింగ్ అమలులోకి తీసుకువచ్చారు కావున పేద ప్రజలు మధ్యతరగతి కుటుంబాల వారు ఈ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడీవో అరుణ మున్సిపల్ మాజీ ఇంచార్జి చైర్మన్ అబ్దుల్ ఖయ్యుమ్( హన్ను) టిడిపి పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శిరం ప్రసాద్ హమీదుల్లా కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు వ్యాపారస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## రుషికొండ ప్యాలెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారిందా?

గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.409 కోట్లతో విశాఖలో రుషికొండ ప్యాలెస్ ను నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న ఈ ప్యాలెస్ మెయింటినెన్స్ ప్రభుత్వానికి గుదిబండగా మారిందని అంటున్నారు. ఈ మేరకు ఈ ప్యాలెస్ వినియోగంపై సచివాలయంలో భేటీ అయిన మంత్రివర్గ ఉపసంఘం కీలక విషయాలు వెల్లడించింది. అవును... రుషికొండ ప్యాలెస్ వినియోగంపై మంత్రివర్గ ఉపసంఘం ఈ రోజు సచివాలయంలో భేటీ అయ్యింది. ఈ భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, డీబీవీ స్వామి, కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.... రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించాలి అనే అంశంపై ఈ మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. ఈ నేపథ్యంలో.. రుషికొండను ప్రజాప్రయోజనకర వినియోగానికి సిఫార్సులు చేసింది! అయితే ప్రస్తుతం ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ ప్యాలెస్ వల్ల ప్రభుత్వానికి నెలకు రూ.25 లక్షల వరకూ ఖర్చవుతుంది! ఇందులో భాగంగా... విద్యుత్ ఛార్జీలు, మెయింటెనెన్స్ ఖర్చులు ప్రభుత్వం భరించాల్సి వస్తోందని మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. ఈ సందర్భంగా... ఈ అంశంపై ప్రతిపాదనలు, సలహాలను మంత్రులు పరిశీలించారు. ఈ క్రమంలో... ఆతిథ్యరంగానికి హోటల్ నిర్వహణ వంటి సలహాలపై చర్చించారు. దీనిపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చేసే అంశంపై కసరత్తు చేశారు. ఈ నేపథ్యంలో.. త్వరలో ఈ రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రభుత్వానికి సబ్ కమిటీ నివేదిక సమర్పించనుంది. గతంలో పర్యాటక శాఖకు సుమారు రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తున్న పరిస్థితి. దీంతో.. ఈ సమస్యను ఎలా అధిగమించాలనే విషయంపై ప్రధానంగా సబ్ కమిటీ చర్చించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా... ఈ భవనాలను ఇప్పటికే స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్, సైన్స్ మ్యూజియం, మానసిక చికిత్సాలయంగా మార్చడం వంటి పలు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. మరి.. వందల కోట్ల ప్రజాధనం వినియోగించిన ఈ ప్రాజెక్టును ఎలా సద్వినియోగం చేసి, పర్యాటక రంగంలో విశాఖపట్నానికి మరింత ఖ్యాతిని పెంచవచ్చునేది ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

## దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే ఫ్రైడే నిర్వాహనతో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ద్వారకా నగర్, లెక్చరర్స్ కాలనీ, మధురా నగర్ ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు.అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా ఆంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మీపతి, బయోలజీస్ట్ కామేశ్వరరావు, మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులకు యువత దూరంగా ఉండాలి



**తోట్లవల్లూరు, అక్టోబర్ 10 (వార్తా ప్రభ):** పొగాకు ఉత్పత్తులు మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలని తోట్లవల్లూరు తాసిల్దార్ ఎం కుసుమకుమారి సూచించారు. స్థానిక జడ్పీ పాఠశాలలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టుబాకో యూత్ ఫ్రీ క్యాంపెయిన్ మరియు మెంటల్ హెల్త్ అవేర్నెస్ కార్యక్రమం పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. పొగాకు ఉత్పత్తులైన బీడీ, సిగరెట్లు, పాన్ మసాలాల ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే అనర్ధాలను కుసుమకుమారి వివరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, రక్షణ చర్యలను ఎన్ డి ఆర్ ఎఫ్ దళాలు విద్యార్థులకు అవగాహన కలిగించాయి. ఆరోగ్య సిబ్బంది అనిల్ కుమార్, దివ్య లత, రత్నం, కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం..

- సమష్టి భాగస్వామ్యంతో ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులేద్దాం
- టెలీ మానస్ ద్వారా అత్యంత నాణ్యమైన మానసిక ఆరోగ్య సేవలు
- దేశంలో ఎక్కడాలేని విధంగా కేంద్రం సహకారంతో సేవలు అందిస్తున్న రాష్ట్రం
- మానసిక సమస్యలను సకాలంలో గుర్తించి సరైన చికిత్స అందించడం ముఖ్యం
- మానసిక ఆరోగ్య రంగంలో ఇండ్లాస్ సేవలు ప్రశంసనీయం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మానసికంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దామని.. దేశంలో ఎక్కడాలేని విధంగా కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మానసిక ఆరోగ్యానికి భరోసా కల్పించే వివిధ కార్యక్రమాలతో పాటు వైద్య సేవలు అందిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ' అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మంత్రి ,కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి తదితరులతో కలిసి 'మెంటల్ హెల్త్ వాక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లతో ప్రజల్లో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 97 కోట్ల మంది వివిధ రకాల మానసిక రుగ్మతలకు గురైనట్లు వెల్లడించారు. మానసిక ఆరోగ్య సమస్యల వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థకు ఏటా ట్రిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లుతోందన్నారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యల బారినపడుతున్నారని.. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో యాంటీనటల్ యాంగ్జైటీ డిజార్డర్‌కు 14-24 శాతం మంది గురవుతున్నట్లు తెలిపారు. మానసిక రుగ్మతలు, ఒత్తిళ్ల వల్ల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయన్నారు. సమాజానికి వెలకట్టలేని వైద్యసేవలందిస్తున్న మానసిక వైద్యులు, క్లినికల్ సైకాలజిస్టుల కొరత వుందని, ఆ కొరత తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని.. ఇండ్లాస్ హాస్పిటల్‌లో క్లినికల్ సైకాలజీ కోర్సులు ప్రారంభమైనట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**టెలీ మానస్‌తో మానసిక ఆరోగ్య సేవలు:** ఏ రాష్ట్రంలో లేని విధంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో టెలీ మానస్ ద్వారా మానసిక ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రతి జిల్లాలోనూ మెంటల్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. దేశ వ్యాప్తంగా 27 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఇస్తే మన రాష్ట్రానికి ఒక కేంద్రం వచ్చిందని, విశాఖపట్నంలోని ప్రభుత్వ మానసిక వైద్యశాల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా అప్‌గ్రేడ్ అయిందన్నారు. మానసిక ఆరోగ్య రంగంలో నిపుణుల కొరత తీర్చేందుకు కోర్సులు, ప్రవేశాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సకాలంలో మానసిక రుగ్మతలను గుర్తించి.. సరైన చికిత్స అందించడం ముఖ్యమని, ఈ దిశగా సమష్టి కృషి, భాగస్వామ్యం అవసరమని, మానసిక వైద్య రంగంలో డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి చేస్తున్న కృషిని అభినందిస్తున్నామని, ఆయన అనుభవాన్ని, సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర సాకారానికి ఆరోగ్యాంధ్ర కీలకమని, ప్రజలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలు మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడే యోగాపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలు నిర్వహించిందని తెలిపారు.లిసదస్సుకు అధ్యక్షత వహించిన డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఇండ్లాస్ డైరెక్టర్ డా. విశాల్.. ప్రజల్లో మానసిక సమస్యలు పెరుగుతుండటానికి కారణాలు, వాటిని ఎదుర్కొంటూ ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తాము ఈ రంగంలో ప్రామాణిక వైద్య సేవలు అందించే దిశగా ముందడుగు వేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. వి.రాధికారెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. శ్రీహరిరావు, లండన్‌కు చెందిన ప్రముఖ ఈఎన్‌టీ సర్జన్ డా. కృష్ణారెడ్డి, కంటి వైద్య నిపుణులు డా. ఇండ్ల స్వప్న, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐఎంఏ - విజయవాడ అధ్యక్షులు డా. హనుమయ్య, పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిరసనగా వైసీపీ నాయకుల కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు సూచనల మేరకు శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ ఆర్ సిపి చేపట్టనున్న కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, శాసనమండలి సభ్యులు మొహమ్మద్ రుహుల్లా పాల్గొని పశ్చిమ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాయన భాగ్యలక్ష్మి, మహ్మద్ రుహుల్లా, కర్నాటి రాంబాబు లు మాట్లాడుతూ పేద విద్యార్థులు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులు డాక్టర్లవడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని గతంలో రాష్ట్రంలో 12 మెడికల్ కాలేజ్ లు ఉంటె జగన్ మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 17 మెడికల్ కాలేజ్ లకు భూములు కేటాయించి నిర్మాణ పనులను ప్రారంభించి 7 మెడికల్ కాలేజిల నిర్మాణం పూర్తి చేసారని వైద్య విద్యను కూడా ప్రారంభమైందన్నారు. మాకు మెడికల్ సీట్లు వద్దు అని కేంద్ర ప్రభుత్వానికి లేక రాసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రయివేటీకరణకు మొగ్గుచూపుతు జోబులు నింపుకునే పనిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. జగన్ మోహన్ రెడ్డి గారు వైజాగ్ నుంచి నర్సీపట్నం పర్యటనలో అనేక ఇబ్బందులకు గురిచేసారని, ఎన్ని ఇబ్బందులు పెట్టిన జగన్ మోహన్ రెడ్డి గారి పట్ల ప్రజాదరణ తగ్గలేదని, వేలాదిగా ప్రజలు పాల్గొని నీరాజనాలు పలికారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోగ్యశ్రీని 2 లక్షల 50వేలకే పరిమితం చేసారని జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో 25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తో వైద్యం చేపించుకునే అవకాశం ఉండేదన్నారు. 2 లక్షల 50 వేల రూపాయలు దాటిన ప్రతి వైద్యానికి ముఖ్యమంత్రిని కలిస్తేనే వైద్యం చెప్పించుకునే అవకాశం ఉందని ఇది ఎంతవరకు సాధ్యమని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రయివేటు వ్యక్తుల లాభాపేక్ష కోసం మెడికల్ కాలేజ్ లను ప్రయివేటీకరణ చేస్తున్నారన్నారు. కోట్ల రూపాయలలో మెడికల్ సీట్లు అమ్ముకుంటున్నారు. 17 ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లు ఉంటె వేల మంది విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించవచ్చన్నారు. యువత గాని, మహిళలు గాని, రైతులు గాని అన్ని విభాగాల వారు కూటమి ప్రభుత్వానికి వెతిరేకంగా ఉన్నారన్నారు. అక్టోబర్ 10 నుంచి నవంబర్ 24 వరకు మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సొంతకాల సేకరణ కార్యక్రమాన్ని దశల వారీగా నిర్వహించి అనంతరం గవర్నర్ గారి దృష్టికి తీసుకువెళ్లి కోటి సంతకాల పాత్రలను అందజేస్తామని మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ పై ఉద్యమాలు చేసి ప్రైవేటీకరణను అడ్డుకుంటామని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మెడికల్ కాలేజ్ ల పిపిపి విధానాన్ని కాంట్రాక్ట్ లను రద్దు చేస్తామని తెలిపారు. మెడికల్ కాలేజ్ ల ప్రయివేటీకరణ చాలా దుర్మార్గమైన చర్య అని చంద్రబాబు ఒక్క కాలేజ్ కూడా నిర్మించలేదన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి శ్రేణులు అందరు భాగస్వామ్యమై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేనిదే బాణసంచా అమ్మరాదు

## వీధి విక్రయదారులు నిర్దేశిత ప్రదేశాలలోనే బాణాసంచా అమ్మాలి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనుమతి లేనిదే బాణాసంచా అమ్మరాదని, వీధి విక్రయదారులు నిర్దేశిత ప్రదేశాలలోనే బాణాసంచా అమ్మాలని డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనం నందు మీటింగ్ హాల్లో దీపావళి సందర్భంగా బాణసంచా అమ్మకం దారులతో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే. అర్జునరావు, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి వెంకటనారాయణ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి మాట్లాడుతూ దీపావళి సందర్భంగా బాణసంచ అమ్మకం దారులు అగ్ని ప్రమాదం జరగకుండా ఖచ్చితంగా ఫైర్ సేఫ్టీ నామ్స్ పాటించాలని అన్నారు. చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థకు ప్రధానంగా సురక్షితమైన దీపావళి జరుపుకోవడమే ముఖ్యమని, అమ్మేవారు వారి చుట్టుపక్క నివసిస్తులు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందికరమైన, ప్రమాదకరమైన వాతావరణం ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరగకుండా ఉండాలంటే కేవలం విలాసమాంతమైన ఓపెన్ గ్రౌండ్లో మాత్రమే బాణసంచా అమ్ముటకు అనుమతిని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ మాట్లాడుతూ వీధి విక్రయదారులు కేవలం నిర్దేశిత ప్రదేశాలలోనే అమ్మకాలు చేయాన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, నగర పరిధిలో గల బాణసంచా అమ్మకం దారులు, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.



## దివంగత మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ తమ్మిన పోతరాజు సేవలు ఆదర్శనీయం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కమ్యూనిస్టు యోదులు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తొలి శాసనసభ్యులు ప్రకాశం బ్యారేజ్ నిర్మాణానికి వారి వంతు సేవలను సలహాలను అందించిన మహోన్నతమైన వ్యక్తి దివంగత కామ్రేడ్ తమ్మిన పోతురాజు సేవలు ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 51 వ డివిజనులో శుక్రవారం తమ్మిన పోతరాజు 113వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తొలి తరం ఎమ్మెల్యే గా అయన చేసిన సేవలను పలువురు గుర్తుకు తెచ్చుకున్నారు. వారి సేవలను స్మరిస్తూ...... ఆంధ్రప్రదేశ్ నగరాల వెల్ఫేర్ %ు% డెవలప్ మెంట్ కార్పొరేషన్ మెంబెర్స్ సుకాసి కిరణ్ కుమార్, బెవర సుధాకర్, మరియు నగరాల కుటుంబ సభ్యులు మరుపిళ్ళ యల్లాజీ, మరుపిళ్ళ సత్యనారాయణ,ఈది నాగేశ్వరావు,కొరగంజి భాస్కర్, తమ్మిన హేమంత్, బెవర రవి,పలువురు నగరాల కుల పెద్దలు పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘన నివాళులు అర్పించారు.

## జాతీయ సాంస్కృతిక ఉత్సవాలతో బెజవాడ పులకించి పోవాలి

***ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, విద్యావైద్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్***



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగిన ఒక సదస్సుకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, విద్యావైద్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమం అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఆదేశం మేరకు నవంబరు 22, 23 తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజులపాటు జరుగనున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ గురించి, కార్యక్రమాల వివరాలను కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సమక్షంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వివరిస్తున్న ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ క్షుణ్ణంగా వివరించారు.'రచయితలు, కళాకారులే కాకుండా కార్టూనిస్టులూ కలవడం గుర్తుండిపోయే ఈ ఉత్సవాలు సమాజాన్ని గొప్పగా ప్రభావితం చేసేవిగా వుండాలి. ఆహ్లాదంగా జరగాలి...బెజవాడ పులకించి పోవాలి. నిర్వహణ ఆ విధంగా ప్లాన్ చేసుకోండి' అంటూ వెన్నుతట్టారు మంత్రి సత్యకుమార్ యాదవ్.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

**నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందే**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఈ శుక్రవారం నుండి నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-2 కార్యాలయం కలరా హాస్పిటల్, నందు సర్కిల్-2 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 17 మంది పైన కేసులపై విచారణ జరిపి వారికి 7980/- రూపాయలు జరిమానా విధించారు.మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మాట్లాడుతూ, రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ 2 ప్రభుదాస్ , ఏ ఎం ఓ హెచ్ 2 డాక్టర్ బాబు శ్రీనివాస్ , శానిటరీ సూపర్వైజర్స్ సలీం మహమ్మద్ , శివరామ ప్రసాద్ , సర్కిల్ -2 సంబంధించిన సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## నేడు జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 11 న (నేడు) శనివారం, కేదారేశ్వరపేట , విఎంసి కళ్యాణమండపంలో నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అను మై బేబీ హాస్పిటల్స్, ఆంధ్ర హాస్పిటల్స్, బెస్ట్ హాస్పిటల్స్ వారి సహకారంతో కేదారేశ్వరపేటలోని విఎంసి కళ్యాణమండపంలో శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరం లో స్త్రీల ఆరోగ్య సమస్యలు అర్థోపెడిక్, డెంటల్, కంటి ,జనరల్ ఫిజిషియన్, గుండె,శ్వాసకోశ సంబంధిత సమస్యలకు నిష్ణాతులైన వైద్యులు ఉచితంగా సేవలందిస్తారన్నారుపశ్చిమ ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఒక ప్రకటన లో తెలిపారు.

# విద్యుత్ శాఖ అధికారి అక్రమాల పై విజిలెన్స్ విచారణ

**అక్రమ విద్యుత్ సర్వీసులు కేటాయించారంటు ట్రాన్స్కో ఏఇ పై ఆరోపణలు**
**సామాజిక కార్యకర్త జంపాన ఫిర్యాదుతో రంగంలోకి విజిలెన్స్ బృందం**

**తోట్లవల్లూరు,అక్టోబర్ 10 (వార్తా ప్రభ):** మండలం లోని దేవరపల్లి గ్రామంలో అక్రమంగా విద్యుత్ సర్వీసులు మంజూరైన అంశంపై యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టిఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదుతో ఇంధనశాఖ విచారణ జరుగుతోంది. గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ సర్వీసు నం. 6711306000471 మంజూరు చేసినట్లు, అలాగే కేటగిరి-1లో గల సర్వీసు నం. 67113060000275 నుండి డైరీ ఫారంకు అనధికారికంగా విద్యుత్ వినియోగానికి అనుమతించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తోట్లవల్లూరు సెక్షన్ ఎ.పి.సి.పి.డి.సి.ఎల్. అసిస్టెంట్ ఇంజనీరు బొందలపాటి దేవదాస్‌పై జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (విజిలెన్స్), ఎ.పి.ట్రాన్స్ కో విజిలెన్స్ వారు విచారణ జరపాలని ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపన



శ్రీనివాసగౌడ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా వెలువడ్డాయి. దేవరపల్లి గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ కులానికి చెందిన దళిత మహిళ కె. ఉమామహేశ్వరమ్మ ఇంటికి "జగజ్జీవన్ జ్యోతి పథకం" ద్వారా మంజూరైన సర్వీసును స్థానిక రెడ్డిబత్తుల శ్రీనివాసరెడ్డి అనధికారికంగా వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే కేటగిరి-1 కింద గల విద్యుత్ సర్వీసును గత 15 ఏళ్లుగా రహదారి అవతల ఉన్న డైరీ ఫారంకు అనధికారికంగా వినియోగించిన ఘటనలో కూడా, 10-04-2025న ఆ సర్వీసు తొలగించినప్పటికీ సంబంధిత అధికారులు జరిమానా విధించలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ అన్ని అంశాలపై తోట్లవల్లూరు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు రావడంతో, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి విచారణకు ఆదేశించినట్లు సమాచారాన్ని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టిఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్ మీడియాకు వెల్లడించారు.

**ఉయ్యూరులో విచారణ :** విద్యుత్ శాఖ అధికారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన తీరుపై జంపాన్ శ్రీనివాస్ గౌడ్ చేసిన ఫిర్యాదుతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.జి.భవాని పర్యవేక్షణలో విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి విచారణలో భాగంగా విజిలెన్స్ ఎస్.ఐ. హారికా జెస్సీ,ఏ.ఎస్.ఐ. రేపూడి.దాస్ లుశుక్రవారం ఉదయం ఉయ్యూరు వచ్చి స్థానికంగా ఉన్న యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్ ను కలిసి స్టేట్మెంట్ను తీసుకున్నారు. సంబంధిత వివరాలను జంపాన శ్రీనివాస్ గౌడ్ అధికారులకు అందజేసి అక్రమాలకు పాల్పడ్డ అధికారి పై తగు చర్యలు తీసుకోవాలనికోరారు. కార్యక్రమంలో యూ.ఎఫ్.ఆర్.టి.ఐ. కోస్తా జిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, యూ.ఎఫ్.ఆర్.టి.ఐ. ప్రతినిధులు మాధవరపు బాబూరావు,ఇటుకల నాగరాజు ,కాగితాల సూరిబాబు,బొల్లా శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంకటహార చతుర్థిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) శ్రీ వి.కె. సీనా నాయక్ గారి దంపతులు పాల్గొని ఘనంగా పూజా కార్యక్రమము నిర్వహణ..ప్రతి తెలుగు మాసంలో వచ్చే సంకటహర చతుర్థి రోజున శ్రీ గణేష్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గణపతి హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా సామాగ్రితో ఆరాధనలు చేసి, స్వామివారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు. దేవస్థానం వైదికకమిటీ సభ్యులు ఈ పూజా కార్యక్రమాలను ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా నిర్వహించారు. శ్రీ వినాయక స్వామికి విశేష పూజలు చేసి, భక్తులకు అనుగ్రహాశీస్సులు అందించారు. సంకటహార చతుర్థిని పురస్కరించుకుని భక్తులు లక్ష్మీ గణపతి ఆలయాన్ని సందర్శించి, విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు.

## మళ్లీ మళ్లీ అదే దుశ్చర్య...

**పదేపదే బూడిద నీరు వదులుతున్న డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ అధికారులు**
**హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టర్ లోకి బూడిద చేరిన బూడిద చేష్టలుడిగి చూస్తున్న ప్రభుత్వ వ్యవస్థలు**





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీటీపీఎస్ అధికారుల నిర్లక్ష్యం స్థానిక ప్రజలకు శాపంగా మారింది. వారి వికృత చర్యలు స్తుతిమించిపోయి ఈ ప్రాంత ప్రజలకు ఆగ్రహం తెప్పిస్తోంది. విచక్షణ లేకుండా, అనాలోచితంగా వ్యవహరించడంతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. మళ్లీ మళ్లీ అవే దుశ్చర్యలు జరుగుతున్న ప్రభుత్వ వ్యవస్థలన్నీ చేష్టలుడిగి చూస్తుండటంతో మరింత ఆవేదనకు గురిచేస్తుంది. ఈ ఎన్టీటీపీఎస్ శాపం నుంచి ఇంకెప్పుడు బయట పడతామని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మూడు రోజుల క్రితం ఎన్టీటీపీఎస్ బూడిద నీరు కృష్ణా నదిలో వదిలిన మరవకముందే మళ్లీ శుక్రవారం ఉదయం ఎన్టీటీపీఎస్ అధికారులు బుడమేరు డైవర్షన్ చానల్ (వేడినీళ్ల కాలువ) మీదుగా కృష్ణా నదిలోకి వదిలేశారు. దీంతో మంచినీరు పంప్ హౌస్ ఫిల్టర్ బెడ్ లో పెద్ద ఎత్తున బూడిద కలవడంతో మరో మరో తాగునీరు కలుషితమైంది. ఎన్టీటీపీఎస్ వికృత చర్యల వల్ల నియోజకవర్గంలోని 104 గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. గుక్కెడు నీటితో గొంతు తడుపుకునేందుకు వాటర్ ప్లాంట్ల వద్ద క్యూ కడుతున్నారు.

## బోధనేతర పనులు బహిష్కరించండి -ఫ్యాప్టో పిలుపు

**జి.కొండూరు: అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాఠశాలల్లో



నానాటికి పెరిగిపోతున్న బోధనేతర పనులవలన విద్యాబోధన కుంటుపడుతుందని,విద్యా ప్రమాణాలు తీవ్రంగా పడిపోతు న్నాయని, ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసే పనులను రాష్ట్ర ఫ్యాప్టో తీర్మానం మేరకు బహిష్కరిస్తూ జి.కొండూరు మండల విద్యా శాఖధికారి-1 పి.వి.నరసింహారావు కి శుక్రవారం జి.కొం దూరు మండల ఫ్యాప్టో మెమోరాండం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు జి.అనుగ్రహ ప్రసాద్, ఏ.భరత్, కె.శ్యామ్ ప్రసాద్, వి.రాంబాబు,బి. తావురియ, ఏ.శిరీష, వి.జయలక్ష్మి, వి.జయశ్రీ, ఎన్.నన, ఎమ్.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎన్టీఆర్ జిల్లా ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ఎ ఆనంద్ కుమార్**





**విజయవాడ పశ్చిమ యాక్టింగ్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గ్రామీణ , పట్టణ నిరుద్యోగ యువతకు, మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ .ఎం .ఈ. జీ. పీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ఎ ఆనంద్ అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ఉపయోగించుకొని లబ్ధి పొందే విధంగా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. కేదారేశ్వర పేట లోని విఎంసి కళ్యాణమండపంలో 4 వ రోజు శుక్రవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘ సభ్యుల సమావేశానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , ఎన్టీఆర్ జిల్లా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ఎ ఆనంద్ కుమార్, పిళ్ళైయార్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ సత్య ప్రశాంత్, ఒమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక, వరుణ్ మోటార్స్ హెచ్ ఆర్ మేనేజర్ పవన్ కుమార్, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జీ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ఎ ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అమలు చేసే పీ .ఎం .ఈ .జీ. పీ పథకం గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాల గురించి అవగాహన పెంచుకోవాలని అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వశక్తితో నిలబడాలనుకునే నిరుద్యోగులకు పి.ఎం.ఈ.జీ.పి పథకం ద్వారా రూ 1 లక్ష నుంచి 50 లక్షల వరకు రుణాలను కేంద్ర ప్రభుత్వం 35 శాతం వరకు సబ్సిడీతో అందజేస్తుందని అర్హులైన వారు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఒమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న పలు అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు ఈ నెల 11 వ తేదీ శనివారం కేదారేశ్వరపేట ఫ్రూట్ మార్కెట్, విఎంసి కళ్యాణమండపంలో జరగనున్న మెగా ఉచిత వైద్య శిబిరంలో అందుబాటులో ఉంటానని గైనకాలజీ, క్యాన్సర్, స్త్రీలకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వరుణ్ మోటార్స్ హెచ్ ఆర్ ఎమ్ పవన్ కుమార్ మాట్లాడారు, టెన్త్,డిగ్రీ, డిప్లొమా , ఐటిఐ అర్హత కలిగి 28 సంవత్సరాల లోపు వారు అర్హతను బట్టి సేల్స్ ఎగ్జిక్యూటివ్, టెక్నీషియన్, పెయింటర్, సర్వీస్ అడ్వైజర్ , మహిళల కొరకు టెలికాలర్ వంటి ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హత ఆసక్తి ఉన్నవారు పశ్చిమ ఎన్డీఏ కార్యాలయంలో బయోడేటా అందజేయాలని వరుణ్ మోటార్స్ హెచ్ ఆర్ మేనేజర్ ఎమ్ పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి , 35 వ డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు బుధాల నంద కుమారి, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా, మోహనలక్ష్మి సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## పోలీసులను బెదిరిస్తే ఉపేక్షించేది లేదు

**జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు. పేర్ని నాని పై చట్టపరమైన చర్యలు.**



**మచిలీపట్నం అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మెడికల్ కళాశాల ధర్నాకి సంబంధించిన పోలీసులు నమోదు చేసిన కేసులో భాగంగా ముద్దాయిలకు 41 సి నోటీసులు ఇచ్చారు. పోలీసుల విచారణకు మేకల సుధాకర్ అలియాస్ సుబ్బన్న హాజరు కాకపోవటం, సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లో మిగతా వారిని కూడా విచారణకు సహకరించవద్దని సంక్షిప్త సమాధానం చేరవేయడాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. చట్టాన్ని ఉల్లంఘించడానికి తీవ్రంగా పరిగణించిన మచిలీపట్నం పోలీసులు సుబ్బన్నను రిమాండ్ తరలించడానికి పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ టౌన్ అధ్యక్షులు మేకల సుబ్బన్నకు మద్దతుగా మాజీ మంత్రి పేర్ని నాని పోలీస్ స్టేషన్ వచ్చి స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఏసుబాబు పై దురుసుగా ప్రవర్తించడం, బెదిరించడానికి ప్రయత్నించడాన్ని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి పేర్ని నాని పోలీస్ ఎస్హెచ్ఓ ఏసు బాబు ను బెదిరించడం పై పేర్ని నాని పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.. పోలీస్ వ్యవస్థ అనేది రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని ఏ పార్టీకి పోలీసులు వత్తాసు పలకరిని, ప్రజలకు సేవ చేయడమే పోలీసు లక్ష్యమని అన్నారు. పోలీసులు చట్టానికి లోబడి పని చేస్తున్నారని వెల్లడించారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులను అగౌరపరిచిన అవమానించిన బెదిరింపులకు పాల్పడే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అలాంటి వారిపై పోలీసులు న్యాయ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## ఎన్ టి టి పి ఎస్ బూడిద లీకేజీలు పరిశీలించిన సబ్ కలెక్టర్ చైతన్య

- మూడు గంటల పాటు విచారణ చేసిన సబ్ కలెక్టర్
- సమస్యను వివరించిన ప్రజా ప్రతినిధులు
- పూర్తి నివేదిక కలెక్టర్లకు సమర్పిస్తానన్న సబ్ కలెక్టర్



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** డాక్టర్ ఎన్టీటిపిఎస్ నుండి బూడిద నీరు కూలింగ్ కెనాల్ లోకి విడుదల చేయడంతో.. అక్కడినుండి 104 గ్రామాలకు త్రాగే నీరు పంప్ హౌస్ లోకి ప్రవేశించి నీరు కలుషితమవుతుంది. గత కొన్ని రోజులుగా ఇదే సమస్య పునరావృతం అవుతుండటంతో సబ్ కలెక్టర్ చైతన్య శుక్రవారం నాడు ఎన్ టి టి పి ఎస్ బూడిద లీకేజీలను పరిశీలించారు. సుమారు మూడు గంటల పాటు విచారణ జరిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్టిటిపిఎస్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చీఫ్ ఇంజనీర్ రామాంజనేయులు తో కలిసి ప్లాంట్ లో బూడిద లీకేజీల ను పరిశీలించారు. అనంతం మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ లక్ష్మి శా ఆదేశాలతో తాగునీటి లో బూడిద సమస్య పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. పూర్తి వివరాలు సేకరించానని, నివేదిక తయారుచేసి కలెక్టర్ కు సమర్పిస్తానని అన్నారు. సమస్యను పునరావృతం చేయకుండా ఉండేందుకు ఎన్టిటిపిఎస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, త్వరలో సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్లలు చనుమోలు నారాయణ రావు, ఉప్పతల గోపాల్ రావు, గుంజ శ్రీనివాస్, టిడిపి నాయకులు మహిళా సైదులు, పులి దాస్, వైసిపి నాయకులు మేడపాటి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా ప్రతినిధులపై అసహనం** సమస్యను పరిశీలకు వచ్చిన సబ్ కలెక్టర్ కు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులు వివరించే ప్రయత్నం చేయటంతో కొంత గందరగోళం నెలకొంది. దీంతో వారిపై సబ్ కలెక్టర్ అసహన వ్యక్తం చేశారు.

**ఎన్టీటిపిఎస్ అధికారుల అత్యుత్సాహం** ప్లాంట్ పరిశీలనకు కు వచ్చిన సబ్ కలెక్టర్ పర్యటనలో ఎన్టీటిపిఎస్ అధికారులు అత్యుత్సాహంతో చూపారు. సెక్యూరిటీ సిబ్బంది సబ్ కలెక్టర్, ప్రజా ప్రతినిధుల మరియు మీడియా వాహనాలను అడ్డుకున్నారు. సబ్ కలెక్టర్ కారు వదిలి, ప్రజా ప్రతినిధులు,మీడియా కు అనుమతి లేదని అడ్డుకున్నారు. ఒక దశలో తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఎన్ టి టి పి ఎస్ లో జరుగుతున్న దురాగతాలు బయట ప్రపంచానికి తెలియకుండా చేసేందుకు మీడియాను కట్టడి చేయడం సరికాదని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయడం తమ బాధ్యతని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధుల సైతం అధికారుల తీరుపై మండిపడ్డారు.



## ఈ నెల 12న ఎస్ .హెచ్.ఓ.లో మానసిక వ్యాధుల ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు టౌన్ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినెల రెండవ ఆదివారం "స్పెషలిస్టులతో ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా అక్టోబర్ నెల రెండో ఆదివారం 12వ తేదీ మానసిక వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ . హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో మానసిక వైద్య నిపుణులుడాక్టర్ కె .ఎల్ తేజస్విని పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందువివిధ సాధారణ మానసిక వ్యాధులు , దీర్ఘకాల వ్యాధులు లైన డయాబెటిస్, అధిక రక్తపోటు బాధితులలో మానసిక సమస్యలుతదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కు అభినందనలు తెలిపిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి అక్టోబర్ 10 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి 2 కోట్ల 80 లక్షలు సిమెంటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం పట్ల కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పామూరు పట్టణానికి ఎంజిఎన్ఆర్ జిఎస్ నిధులతో ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి పామూరు పట్టణంలో విస్తారంగా సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని జరిపించారు. నెల్లూరు రోడ్డులోని మయూరి లాడ్జి దగ్గర నుండి బైపాస్ వరకు సింగిల్ సిమెంట్ రోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం హర్షించదగినదని వారు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని నియోజకవర్గం ప్రజలు ప్రశంసిస్తున్నారని దారపనేని, బైరెడ్డి పేర్కొన్నారు.

## యార్లగడ్డ నేతృత్వంలో గన్నవరం అభివృద్ధి :మాజీ మంత్రి వసంత



**గన్నవరం, అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై మాజీ హోం మంత్రి, అప్కాబ్ మాజీ చైర్మన్ వసంత నాగేశ్వరావు హర్షం వ్యక్తం చేశారు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆయన యార్లగడ్డను కలిసి పలు అంశాలపై చర్చించారు గన్నవరంలో రహదారుల అభివృద్ధి పారిశ్రామిక అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలు చేయటంలో యార్లగడ్డ చేపట్టిన ప్రత్యేక చొరపై వసంత నాగేశ్వరావు అభినందించారు. యార్లగడ్డ నేతృత్వంలో గన్నవరం దశ, దిశ మారుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ అడ్డుకోవడం తోపాటు అవినీతి రహిత పాలనందిస్తున్న యార్లగడ్డ ను ప్రత్యేకంగా అభినందించారు. యార్లగడ్డ ను ఎమ్మెల్యే గా గెలిపించుకోవడం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా వసంత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు జాకీర్ హుస్సేన్

**కళాశాల విద్యార్థిని ఎంపిక**



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):** డిసెంబర్ నెలలో ఒరిస్సాలో జరగనున్న రాబోయే జాతీయ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు నుండి డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల విద్యార్థి కోలపనేని గగన శ్రీ చౌదరి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ తెలిపారు. అక్టోబర్ 4 నుండి 7 వరకులి అనంతపురంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ (యూ-17) బాలుర మరియు బాలికల బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లో రెండు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. అంతే కాకుండా సింగిల్స్ మరియు మిక్స్‌డ్ డబుల్స్ విభాగాలలో స్వర్ణం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నజీఫ్ పాషా ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నాగుల మీరా,అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# మహిళల సమస్యల సత్వర పరిష్కారానికి త్వరలో ఆన్ లైన్ పోర్టల్

● విద్యార్థులు విద్య, కెరీర్ పై దృష్టి సారించాలి.. ● కురుపాం ఘటనను సుమోటోగా స్వీకరించాము. ● సమస్య ఎక్కడైనా జరిగిన వెంటనే తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటున్నాము. ● బాలికలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ● రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్. శ్రీమతి రాయపాటి శైలజ





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బాలికలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినా, సోషల్ మీడియాలో తప్పుగా పోస్ట్ చేసినా కఠిన చర్యలు తప్పవని ఏపీ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి. రాయపాటి శైలజ అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని యూజీసీ ఉమెన్స్ స్టేడీ సెంటర్, ఏపీ మహిళా కమిషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో స్పాట్ లైట్ సెషన్ ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమతి. రాయపాటి శైలజ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రతి యేడాది అక్టోబర్11న జరుపుకుంటున్నామని, కాని బాలికా దినోత్సవాలు అంటూ ఒక్క రోజు జరుపుకోవడం కాదు.. ఏడాది మొత్తం అవగాహన సదస్సులు జరుపుకున్నప్పుడే అద్భుత ఫలితాలు సాధించగలమన్నారు. దీంతో సమాజంలో సైతం మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నారులు, బాలికలు, మహిళలు స్వేచ్ఛగా,సంతోషంగా జీవించే హక్కు కలిగి ఉన్నారని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. బాలికలు, మహిళలు చదువుకునే సమయంలో, ఉద్యోగ విధుల్లో ఉన్నసమయంలో ఎటువంటి భయం లేకుండా జీవితం కొనసాగించేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పని ప్రదేశంలో అఘాయిత్యాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర మహిళా కమిషన్ విధులు, విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని శ్రీమతి. రాయపాటి శైలజ సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ మహిళా చట్టాలపై అవగాహన పెంచేలా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు, బాలికలు స్వయంగా తమ కార్యాలయానికి రాలేని పరిస్థితులు ఉండటం, మరోక సందర్భంలో తమ వివరాల గోప్యత వంటి విషయాలను గుర్తించి ఆన్ లైన్ పోర్టల్ ను సిద్ధం చేస్తున్నామన్నారు. సదరు పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేస్తే ఆ ఫిర్యాదు స్టేటస్ కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. తమ వద్దకు ఫిర్యాదుల్లో ఎక్కువగా తెలిసీ తెలియని వయస్సులో చేసిన పొరపాట్ల వల్ల జరుగుతున్నాయని గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు వారిలో చైతన్యాన్ని తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల బాలికల నుంచి ఒక ప్రశ్న తరుచూ ఎదురవుతుందని, బాలికలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఆలస్యం అవుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలపై అఘాయిత్యాయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా దేశంలోనే మొదటి రాష్ట్రంగా మన ఏపీని నిలపాలన్న ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. మరోకరు అలాంటి తప్పుడు పనులు చేయకుండా భయపడే విధంగా చట్టాలు ఉండాలని విద్యార్థుల నుంచి పెద్ద సంఖ్యలో విజ్ఞప్తులు రావడం హర్షనీయమన్నారు. చట్టాలపై అవగాహన సదస్సులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడంతో పాటు విద్యలో ఒక భాగం చేయాలన్న ఆలోచన చేస్తున్నామని శ్రీమతి. రాయపాటి శైలజ తెలిపారు. కురుపాం ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా తీసుకోవడం జరిగిందన్నారు. అక్కడికి వెళ్లి పరిస్థితులను అంచనా వేయడం జరిగిందన్నారు. ముందుగా మారపు ట్రస్ట్ ఛైర్మన్ శ్రీమతి. ఆర్. సుయజ్ శ్రీమతి. రాయపాటి శైలజతో ముఖాముఖి నిర్వహించారు. మహిళలపై నేడు జరుగుతున్న అఘాయిత్యాలు, సోషల్ మీడియా వేదికగా వేధింపులు ఇలా పలు అంశాలపై అడిగిన ప్రశ్నలకు శ్రీమతి. రాయపాటి శైలజ విపులంగా సమాధానాలు చెప్పారు. విద్యార్థినీలు అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానాలు చెప్పడంతో పాటు వారిలోని జిజ్ఞాసను ప్రశంసించారు. అనంతరం కేబీఎన్ కళాశాల ఉపాధ్యాయ, అధ్యాపక బృందం శ్రీమతి. రాయపాటి శైలజను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి మెమోంటో బహుకరించారు. కార్యక్రమంలో కళాశాల బాలికలు పాల్గొన్నారు.

## నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్ల ముప్పు: ప్రజారోగ్యానికి పెను ప్రమాదం

(సి. హెచ్. ప్రతాప్)

ప్రస్తుత ఆధునిక జీవనంలో, స్వచ్ఛమైన తాగునీరు అనేది ఒక ప్రాథమిక హక్కు మాత్రమే కాదు, ఆరోగ్యానికి అత్యంత కీలకం. అయితే, ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా పట్టణాలు, నగరాల శివార్లలో నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్ల బెడద విపరీతంగా పెరిగింది. అనుమతులు లేకుండా, కనీస పరిశుభ్రతా ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న ఈ వ్యాపారం, ప్రజారోగ్యానికి పెను ప్రమాదాన్ని సృష్టిస్తోంది. ఇది కేవలం ఆర్థిక నేరం కాదుబీ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే తీవ్రమైన నేరం.నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్ల నుండి సరఫరా అవుతున్న నీరు, ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన దుష్ప్రభావాలను చూపిస్తోంది. ఈ ప్లాంట్లలో నీటిని శుద్ధి చేయడానికి సరైన రివర్స్ ఆస్మోసిస్ (ఆర్.ఓ.) వ్యవస్థలు, లేదా ఇతర శుద్ధీకరణ పద్ధతులు ఉపయోగించరు. కొన్ని చోట్ల, సాధారణ పంపు నీటిని లేదా మురికి నీటిని కూడా రసాయనాలు, క్లోరిన్ కలిపి ప్యాకేజింగ్ చేస్తున్నారు. దీనివల్ల ఆ నీటిలో హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు, భారీ లోహాలు మరియు ఇతర రసాయన కాలుష్యాలు ఉండే ప్రమాదం ఉంది. ఈ కలుషితమైన నీటిని తాగడం వల్ల ప్రజలు టైఫాయిడ్, కలరా, పచ్చ కామెర్లు వంటి తీవ్రమైన నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నారులు, వృద్ధులు ఈ నీటి వల్ల త్వరగా అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ నకిలీ వ్యాపారం ప్రజలకు నాణ్యమైన నీటిని అందించడంలో ప్రభుత్వ వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని కూడా దెబ్బతీస్తోంది.ఈ నకిలీ ప్లాంట్లు ఇంత వేగంగా వృద్ధి చెందడానికి అనేక కారణాలు ఉన్నాయి. తక్కువ పెట్టుబడితో, నాణ్యతా పరీక్షలు లేకుండా నీటిని విక్రయించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చనే దురాశ ప్రధాన కారణం. స్థానిక ప్రభుత్వాలు, ఆహార భద్రతా విభాగాలు మరియు ఔషధ నియంత్రణ సంస్థల మధ్య సరైన సమన్వయం లేకపోవడం, తనిఖీలు సరిగా నిర్వహించకపోవడం ఈ వ్యాపారానికి ఆస్కారం ఇస్తోంది. మినరల్ వాటర్ ప్రమాణాల గురించి, స్వచ్ఛమైన నీటిని గుర్తించే పద్ధతుల గురించి ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వల్ల సులభంగా మోసపోతున్నారు. నకిలీ నీరు సాధారణంగా తక్కువ ధరకు లభిస్తుండటంతో, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు దీనిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.ఈ పెరుగుతున్న ముప్పును అరికట్టడానికి ప్రభుత్వాలు తక్షణమే కఠినమైన, బహుముఖ వ్యూహాన్ని అమలు చేయాలి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ.) మరియు స్థానిక సంస్థలు సంయుక్తంగా తరచుగా, ఊహించని తనిఖీలను నిర్వహించాలి. అనుమతులు లేకుండా పనిచేస్తున్న ప్లాంట్లను తక్షణమే సీజ్ చేయాలి. ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడిన వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి, కఠినమైన శిక్షలు విధించాలి. నీటి శుద్ధి ప్రక్రియలో ఉపయోగించే పరికరాలు, రసాయనాలు మరియు తుది ఉత్పత్తి నాణ్యత విషయంలో "బీఐఎస్" ధృవీకరణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. ప్రతి ప్లాంటు తమ నాణ్యతా పరీక్షా ఫలితాలను బహిరంగంగా ప్రదర్శించేలా నిబంధన తీసుకురావాలి.నకిలీ ప్లాంట్లను గుర్తించడానికి, ప్రజలు ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక కేంద్రీకృత వేదిక లేదా టోల్-ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలి. ఈ సమాచారాన్ని ఉపయోగించి తక్షణమే చర్యలు తీసుకోవాలి. ప్రజలకు స్వచ్ఛమైన నీటి ప్రమాణాల గురించి, అసలు ప్లాంట్‌ను నకిలీ ప్లాంట్‌ను గుర్తించే విధానం గురించి, పరిశుభ్రత లేని నీరు తాగడం వల్ల వచ్చే ప్రమాదాల గురించి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.ముగింపులో, నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్ల సమస్య కేవలం నియంత్రణ వైఫల్యం మాత్రమే కాదుబీ ఇది సామాజిక ఆరోగ్యానికి సంబంధించిన ఒక ముఖ్యమైన పరీక్ష. ప్రజల ప్రాణాలను కాపాడటానికి, వారి ఆరోగ్య భద్రతకు భరోసా ఇవ్వడానికి, ప్రభుత్వ యంత్రాంగం నిద్రాణ స్థితి నుండి బయటపడి, ఈ అనైతిక వ్యాపారాన్ని సమూలంగా అంతం చేయాలి. లేకపోతే, నకిలీ నీటితో వచ్చే వ్యాధులు రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థపై తీవ్ర భారాన్ని మోపుతాయి

## " రేపు..ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దసరా మేళా... అందరూ రండి"!

● రేపు జింకల పార్క్‌లో వైభవంగా దసరా మేళా. ● ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న గణేష్ నేత , ● సంఘం గౌరవ అధ్యక్షులు, భారత పద్మశాలి బాసర అన్నసత్రం, ఛైర్మన్, రాపోలు సుధాకర్ నేత.






**ఎల్బీనగర్/వార్తాప్రభ(అక్టోబర్ 10):**ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 23వ దసరా మేళా ఈనెల 12న జింకల పార్క్‌లో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా మేళా కమిటీ ప్రెస్‌మీట్‌లో ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. గత 22 మేళాలను అద్భుతంగా నిర్వహించిన అనుభవంతో ఈసారి మరింత వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అన్ని విభాగాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎల్బీనగర్ పద్మశాలి సంఘం సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్ నేత మాట్లాడుతూ..రాష్ట్రం నలుమూలల నుంచి పద్మశాలి బంధువులు పెద్దఎత్తున హాజరై మేళాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ గౌరవ అధ్యక్షులు,అఖిల భారత పద్మశాలి బాసర అన్న సత్రం ,ఛైర్మన్ ,రాపోలు సుధాకర్ నేత మాట్లాడుతూ.. ఈ మేళా పద్మశాలీల ఐక్యతకు ప్రతీకగా, సాంస్కృతిక, సామాజిక అభివృద్ధికి వేదికగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు.దసరా మేళా కమిటీ ఛైర్మన్ కౌకుంట్ల రవితేజ మాట్లాడుతూ.. మేళాకు అన్ని విభాగాల మరియు యువజన విభాగం నుంచి అందరూ సహకరించాలని, 23వ దసరా మేళ మరింత పకడ్బందీగా నిర్వహించి, అందరి సహకారంతో విజయవంతం చేయాలని కోరారు.సంఘం ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్ నేత మాట్లాడుతూ...దసరా మేళాకు సహకరిస్తున్న పెద్దలందరినీ ఆహ్వానించామని, అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు.కార్యక్రమంలో ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు, ట్రెజరర్ నేతలతో పాటు పలు డివిజన్‌ల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఇన్స్పెక్టర్ వర్సెస్ మాజీమంత్రి.



**మచిలీపట్నం అక్టోబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం పోలీస్ స్టేషన్ వద్ద శనివారం మధ్యాహ్నం హై టెన్షన్ వాతావరణ నెలకొంది. మాజీమంత్రి కృష్ణాజిల్లా వైఎస్‌ఆర్సిపి పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య నాని మచిలీపట్నం పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ఏసు బాబు పై మండిపడ్డారు. పోలీస్ స్టేషన్లో కాస్తంత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇన్స్పెక్టర్ ఏసుబాబు, మాజీ మంత్రి పేర్ని నాని మధ్య మాటల యుద్ధం జరిగింది. మాజీమంత్రి సీఐ పై దురుసుగా మాట్లాడటానికి గ్రహించిన ఉన్నతాధికారులు జోక్యం తో సద్దుమణిగింది. మచిలీపట్నం పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి పేర్ని నాని ఇన్స్పెక్టర్ పై మండిపడటం గల కారణాలను తెలుసుకుందాం. స్థానికుల కథనం ప్రకారం ఇటీవల మెడికల్ కళాశాలను ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్నారని నిరసనగా వైఎస్‌ఆర్సిపి పార్టీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పోలీసులు అనుమతి లేదని దాదాపు 400 మంది పై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ధర్నాకు వచ్చిన కొంతమందిని గుర్తించి 41సి నోటీసులు ఇచ్చి పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. 41 సి నోటీసులకు రెస్పాండ్ అవ్వలేదనే కారణంగా పోలీసులు మచిలీపట్నం వైఎస్‌ఆర్సిపి పార్టీ నగర అధ్యక్షులు మేకల సుధాకర్ అలియాస్ సుబ్బన్న అరెస్టు చేయడానికి పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. విషయాన్ని తెలుసుకున్న పేర్ని నాని పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండించారు. సుబ్బన్నకు మద్దతుగా వైఎస్‌ఆర్సిపి కార్యకర్తలతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. ఈ సందర్భంగా మచిలీపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ తో మాట్లాడే సమయంలో కోపంతో ఊగిపోయిన పేర్ని నాని సిఐపై మండిపడ్డారు. దీనికి స్పందించిన ఇన్స్పెక్టర్ , మాజీ మంత్రి మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. కోటీ సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):** మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్యాచరణలో భాగంగా, కోటీ సంతకాలు ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరించారు.మాజీ మంత్రి మరియు మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కూడా వైద్య విద్య అందించాలన్న నిశ్చయంతో జగన్మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలలు శంకుస్థాపన చేసి, వాటిలో కొన్ని పూర్తి అనుమతులు సిద్ధమైన తర్వాత కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయటం దుర్మార్గమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు గా ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను మార్చి తమ పెట్టుబడిదారులకు కట్టబెట్టాలని చంద్రబాబు ఆలోచన చేశారని అన్నారు. దీనిని వైఎస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అందులో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ - మండల పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు - సభ్యులు, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులంలో మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు



**చేజర్ల అక్టోబర్ 10 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత అది జీవిత నాణ్యత మరియు నిద్ర పై చూపే ప్రభావం గురించి ప్రిన్సిపల్ శ్రీమతి హెచ్ పద్మజ కెరీర్ గైడెన్స్ మరియు మెంటల్ హెల్త్ కౌన్సిలర్ బి.మల్లికార్జున వివరించారు. ప్రతిరోజు యోగా వ్యాయామం మంచి ఆహారం ద్వారా మనసు ప్రశాంతంగా ఉంచుకోవచ్చని తెలిపారు.భావోద్వేగ సహాయం కోసం కుటుంబం స్నేహితులు ఉపాధ్యాయులతో భావాలను పంచుకోవడం అవసరమని సూచించారు.మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.అలాగే ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది గర్ల్ చైల్డ్ సందర్భంగా బాలికల సాధికారత సమానత్వం పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ పద్మజ మల్లికార్జున బాలికల హక్కులు వారి భవిష్యత్తు అభివృద్ధి సమాజంలో వారి పాత్రపై ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చేందుకే 'ఇందిరమ్మ క్యాంటీన్'

● కూకట్‌పల్లిలో కాంగ్రెస్ నేతల భోజన పరిశీలన ● ఆహార నాణ్యత, రుచిపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు ● త్వరలో టిఫిన్ సేవలు ప్రారంభం: నేతలు





**కూకట్ పల్లి, అక్టోబర్10(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ క్యాంటీన్'లో పేదలకు అందుతున్న భోజనం నాణ్యత, రుచిని కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు క్యాంటీన్‌ను సందర్శించి స్వయంగా భోజనం చేశారు. పప్పు, కర్రి, పచ్చడి తో భోజనం రుచిగా ఉన్నట్లు నేతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ భోజనం చేస్తున్న స్థానికులతో నేతలు మాట్లాడి, ఆహారం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం మాత్రమే అందిస్తున్నారు. రూ. 5 చెల్లించి పేదలు కడుపునిండా భోజనం చేస్తున్నారు. ఒక భోజనం పూర్తి ఖరీదు రూ. 29.83 కాగా, ఇందులో లబ్ధిదారుడు రూ.5 చెల్లిస్తుండగా, మిగిలిన రూ. 24.83ను జీహెచ్‌ఎంసీ సబ్సిడీ రూపంలో భరిస్తోంది. భోజనం నాణ్యత,రుచి చాలా బాగున్నాయని, ఇంత తక్కువ ధరలో మంచి ఆహారం దొరకడం సంతోషంగా ఉందని స్థానికులు నేతలకు తెలిపారు.ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంతో నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం, ఆకలి తీర్చాలనే సంకల్పంతోనే ఈ ఇందిరమ్మ క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నేతలు ముఖ్యమైన ప్రకటన చేశారు. ప్రస్తుతం మధ్యాహ్నం 12:00 గంటల నుంచి 2:30 గంటల వరకు భోజనం అందిస్తుండగా,త్వరలోనే ఉదయం 7:00 గంటల నుంచి 9:30 గంటల వరకు కేవలం రూ. 5 కే టిఫిన్ సేవలను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ నాయుడు,114 డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్,115 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, మేకల మైకల్, ఏఎంసీ డైరెక్టర్ ఫణీంద్ర, డివిజన్ సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, కృష్ణారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా లైవ్లీ హుడ్ ప్రమోషన్ బ్రోచర్ ఆవిష్కరణ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):** మెప్మా ఆధ్వర్యంలో లైవ్లీహుడ్ ప్రమోషన్ బ్రోచర్ ను ఇబ్రహీంపట్నం, కొండపల్లిలో శుక్రవారం ఆవిష్కరించారు. కొండపల్లి పట్టణ పరిధిలోని మెప్మా విభాగంలో లైవ్లీ హుడ్ ప్రమోషన్ బ్రోచర్స్ ను ఆర్పీలకు అందజేశారు. ఈ సందర్భంగా మెప్మా సిటీ మిషన్ మేనేజర్ (సీఎంఎం) శ్రీధర్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూచనల మేరకు 51 రకాల వ్యాపార యూనిట్స్ ను ఏర్పాటు చేసుకునే సౌకర్యం ఏపీ మెప్మా జీఐవీ.ఐఎన్ వెబ్ సైట్ లో ఉందన్నారు. కొండపల్లి పట్టణ పరిధిలో వ్యాపార రంగంలో స్థిరపడాలనుకునేవారు చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీవో వెంకయ్య, ఆర్పీలు పాల్గొన్నారు.

## చిత్తలూరులో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం



**చేజర్ల అక్టోబర్ 10 (వార్తాప్రభ)** చిత్తలూరు ఎస్సీ అంగన్వాడీ కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం నందు తల్లులందరిని హాజరు పరిచారు. ఐసిడిఎస్ చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ ఎం.పద్మ పాల్గొని పుట్టినప్పటి నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలు ఉండేటువంటి ఇండ్లను సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులందరికీ పిల్లలకు ఇచ్చేటువంటి ఆహారము వారి వయసుకు తగినటువంటి ఎత్తు బరువు పెరిగేలా చూడాలని పేర్కొన్నారు.ప్రతి కుటుంబంలో పురుషులు భాగస్వామ్యం ఉండాలని గర్భవతులు బాలింతలు మరియు చిన్నపిల్లలు తీసుకునే ఆహార విషయంలో పురుషులు కూడా అవగాహన కలిగి ఉండి వారి పట్ల శ్రద్ధ వహించి తగిన పోషకాహారం వారికి అందేలా చూసుకొని తల్లులు పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న చంద్రబాబుకు జంపాల శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**దేశంలో అత్యంత సమర్థవంతమైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా.. సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు సేవలందిస్తూ ముఖ్యమంత్రిగా 15 ఏళ్లు పూర్తి చేసుకున్న చంద్రబాబు కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఒక ప్రాంతీయ పార్టీ నుంచి ముఖ్యమంత్రిగా ప్రస్థానం ప్రారంభించి 15 ఏళ్లు పాటు విజయవంతంగా కొనసాగడం అరుదైన అంశం అని తెలిపారు.మరో 15 ఏళ్ల పాటు కూడా ముఖ్యమంత్రిగా ఆయన పాలన నిర్విరామంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.నాడు విజన్ 2020 అన్నా.. నేడు స్వర్ణాంధ్ర 2047 అన్నా.. పీ4 తో పేదరికానికి చరమగీతం పాడాలన్నా.. ఆయన విజన్ కు నిదర్శనం.

# కిడ్నీ బాధితునికి వైసిపి నేత కుంచె రమణారావు ఆర్థిక సాయం..



**అమలాపురం,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** అమలాపురం రూరల్ మండలం బండారులంక శ్రీరామ్ నగర్ కు చెందిన చేట్ల నాగేశ్వరరావు కుమారుడు రామ్మోహన్ రావు కిడ్నీ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నేత,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు కిడ్నీ బాధితుడు రామ్మోహన్ రావు వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.10 వేలు చెక్ ను రామ్మోహన్ రావు అతని తల్లి కి అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు రామ్మోహన్ రావు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యదర్శి సరెళ్ల రామకృష్ణ వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు,శ్రీను, నేరేడుమిల్లి శ్రీను,నేలపూడి సుగంధ కుమార్,దంగేటి సుబ్బు,గంటా లక్ష్మీ ప్రసాద్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జయలక్ష్మి కి యర్రపోతు చేవేంద్ర కు అంకెం





**పెడన,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలో మరో రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చైర్మన్ లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది తీసుకుంది. పట్టణంలోని జయలక్ష్మి సొసైటీకి యర్రపోతు నాగేశ్వరరావు చేవేంద్ర సొసైటీకి అంకెమ్ పైడేశ్వరరావు లను చైర్మెన్ గా నియమిస్తూ సహకార శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఒకటి రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడనుంది. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు సహకార శాఖ ఈ నియామకాలను జరిపింది. వీరిద్దరూ కూడా టిడిపికి చెందినవారు. తమకు ఈ పదవులు లభించడానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ పరిధిలో రైతులకు సేవలు అందించే విషయంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు

# బోధనేతర పనులు బహిష్కరిస్తున్నాం



**కృత్తివెన్ను,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఫ్యాప్టో అధ్వర్యంలో లో శుక్రవారం నుండి బోధనేతర పనులు విద్యాశక్తి కార్యక్రమాలు బహిష్కరిస్తూ మండల విద్యాశాఖాధికారి 2 ఎస్ కె డి వి ప్రసాదరావు కీ మెమొరాండం అందజేసారు ఈ సందర్భంగా నాయకులు కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వలన బోధనా సమయం హరించుకు పోతున్నదని, ఉపాధ్యాయులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగి పోయాయని పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోనందున, ఉపాధ్యాయులు కేవలంబోధనకే పరిమితమై, విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయించిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు,అలాగే ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజన పథకమునకు సంబంధించిన పనులు మాత్రమే చేపడతామని,అలాగే పరీక్షలు నిర్వహణ,మూల్యాంకనం చేయడం తప్ప మరే బోధనేతర పనులు చేపట్టబోమని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో ఫ్యాప్టో నాయకులు టి వి ప్రసాదు,బొర్రా వీరాస్వామి, ఉండి పురుషోత్తం, సానా రామకృష్ణ,బి శేషగిరి,మహమ్మద్ రఫీ, సైకం ఆదినారాయణ, కె విశ్వనాథ్, మురళీ కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కృత్తివెన్ను,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** నేడు కృత్తివెన్ను మరియు లక్ష్మీపురం సబ్ స్టేషన్ కు సరఫరా అయ్యే 33kv కృతి వెన్ను ఫీడర్ మరమత్తులు నిమిత్తం నిలిపివేయబడును. సమయం ఉదయం 8.00గంటల నుండి 12.30 గంటల వరకు. దీని వలన కృతి వెన్ను మరియు లక్ష్మీపురం సబ్ స్టేషన్ ల మీద ఉన్న గ్రామాలకు మరియు ఆక్వా వినియోగదారులకు అంతరాయం కలుగుతుంది అని వినియోగదరు సహకరించలని జి గోవిందరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఒక ప్రకటన లో తెలిపారు

# శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పట్టణం మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు ఘనంగా జరిగాయి. 100 మంది దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. లోక కళ్యాణార్థమై విశిష్టత కలిగిన శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ఈ.ఓ. యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) తెలిపారు. హోమ పూజల్లో ధర్మకర్తల కమిటీ చైర్మన్ సాయన రాజేష్ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎండపల్లిలో అప్సాడ చట్టం 2020 గురించి అవగాహన సదస్సు..



**కృత్తివెన్ను,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** మునిపేడ- యండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కృత్తివెన్ను మత్స్య శాఖ వారిచే రైతులకు అప్సాడ చట్టం- 2020 గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించడం జరిగినది ఈ సమావేశంలో ఎ డి ఎ సీతా రామ రాజు మాట్లాడుతూ రైతులు అప్సాడ చట్టం కి ద్వారా లైసెన్స్ పొందితే వచ్చే కరెంటు సబ్సిడీ గురించి వివరంగా తెలిపారు. కృత్తివెన్ను మండల మత్స్య అభివృద్ధి అధికారి వారు ఆక్వా సాగు చేసే రైతులు అందరూ విధి గా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఫిషరీస్ ఏ డీ సీతా రామ రాజు ఎఫ్ డీ వో అంజని, వి ఎఫ్ ఏ లు సుధాకర్ , మహేష్ మరియు యండపల్లి సర్పంచ్ ప్రభు ప్రసాద్ మరియు రైతులుదాసరి ఆదినారాయణ గంటా మురళీ తదితరులు పాల్గొన్నారు

# వన్యప్రాణి వారోత్సవాల్లో యోగానంద్ విద్యార్థుల ప్రతిభ



**కాకినాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో కాకినాడ వివేకానంద పార్కు ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలో 84పాఠశాలు, కళాశాలల నుంచి 628మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో కాకినాడ తిలక్ వీధిలోని యోగానంద్ హైస్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థినులతోపాటు ముగ్గురు విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ టి.వి.రవీంద్ర విజేతలను అభినందించారు. పోటీల్లో విజేతలను కోరంగి మడఅడవులకు సందర్శనకు తీసుకెళ్లడం తోపాటు జిల్లా అటవీశాఖాధికారి ఎన్.రామచంద్రరావు చేతులమీదుగా మెమెంటో, సర్టిఫికెట్ అందజేసినట్టు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయకుమార్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు లో "ఫ్రై డే డ్రై డే" నిర్వహణ..




**పెనుగంచిప్రోలు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో ఆరోగ్య సిబ్బంది "ఫ్రై డే డ్రై డే" కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, సంబంధిత హెల్త్ డిపార్టు మెంట్ అధికారులు కలసి గ్రామం లో ఇంటీం టీ కీ తిరిగి పరిశీలించి న్నారు. నిల్వ వున్న నీటిని తీసివేయడం ద్వారా దోమల ఉత్పత్తి ని అరికట్టాలని సూసించారు. నిల్వ నీటి వల్ల వచ్చే డెంగీ, మలేరియా, వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వాటి పై ప్రజలకు అవగా హన కల్పించి న్నారు..

# ఆయుర్వేద డా. ప్రియ దర్శినిని సన్మానించిన జనసేన అధ్యక్షుడు



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో శుక్రవారం ఆయుర్వేద వైద్యశాల రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర వైద్యాధికారి ప్రియదర్శనిని జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకర్ శెట్టి సాయికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరబాబు రాజేష్ బసవయ్య తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పని చేద్దాం



**విస్సన్నపేట,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో విస్సన్నపేట పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి తిరువూరు ఏఎంసి మాజీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మాట్లాడుతూ ప్రభుత్వం తమ హామీలు నెరవేర్చలేకపోయిందని అసత్యాలు ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అన్నారు.వైసిపి రథసారథి వైయస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలతో ప్రజల పక్షాన నిలుద్దామని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సమిష్టిగా పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు ఎంపీటీసీ గద్దల మల్లయ్య, కోప్షన్ నెంబర్ జాఫర్ బాబా ,అధికార ప్రతినిధి ముంగా జయరాజు, జిల్లా నాయకులు పల్లెపాం లక్ష్మయ్య, ప్రకాష్,బీసీ నాయకులు కోట శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ భూక్యరాణి,జిల్లా నాయకులు ఏ లాలయ్య, ముస్లిం నాయకులు షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**-గుడివాడ పరిసర ప్రాంతాల ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే..**



**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరు రోడ్డు లోని ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ పరిసర ప్రాంతాల ప్రజల నుండి ఎమ్మెల్యే రాము సమస్యల అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నారు. ప్రాధాన్యత ప్రకారం ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వినతులు ఇచ్చిన వారికి అయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్థికపరమైన అంశాలు తప్ప అత్యధిక శాతం సమస్యలను రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియజేశారు. పథకాలు అమలులో ప్రభుత్వ పాలసీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా వేదిక కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంతో మంచి సమాజం..

**● ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రబాబు ● "ఒత్తిడిని అధిగమించడానికి సరైన మార్గాలు" అంశంపై వక్తృత్వ మరియు వ్యాసరచన పోటీలు.. విజేతలకు బహుమతులు అందజేత..**



**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీశంకర పురం లో గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో "అంతర్జాతీయ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2025" ను నిర్వహించారు. ఈ కార్యక్రమము లో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. రవీంద్ర బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు యొక్క ముఖ్యఉద్దేశ్యం మరియు విద్యార్థులు మానసిక ఆరోగ్యం గ ఉండాలి అంటే ఒత్తిళ్లను అధిగమించడానికి లింగ భేదం లేకుండా అందరూ పాటించాల్సిన పద్ధతులున్నాయి. శారీరక ఆరోగ్యంపై దృష్టి పెట్టండి.. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడవడం, ఈత కొట్టడం లేదా యోగా చేయడం వల్ల ఒత్తిడి హార్మోన్లు తగ్గి, మానసిక స్థితి మెరుగుపడుతుంది. సరైన నిద్ర.. రోజుకు 7-8 గంటల నాణ్యమైన నిద్ర ఉండేలా చూసుకోండి. నిద్ర లేకపోవడం ఒత్తిడిని మరింత పెంచుతుంది. ఆహారం.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోండి. కెఫీన్ (టీ, కాఫీ), ఆల్కహాల్ వంటి వాటిని పాటించాలి అని తెలియ చేసినారు. వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం మాట్లాడుతూ ధ్యానం, శ్వాస వ్యాయామాలు రోజుకు 10 నిమిషాలు లోతైన శ్వాస లేదా ధ్యానంచేయడం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. మైండ్ఫుల్నెస్ మీరు చేసే పని చేసేటప్పుడు పనిపై గానీ భోజనం చేసేటప్పుడు భోజనంపై, నడిచేటప్పుడు నడకపై ఏకాగ్రత పెట్టాలి. గతం, భవిష్యత్తు గురించి ఆలోచించకుండా వర్తమానంపై దృష్టి పెట్టడం అలవాటు చేసుకోవడం చాలా మంచిది అని విద్యార్థులకు హితవు పలికినారు. అనంతరం "ఒత్తిడిని అధిగమించడానికి సరైన మార్గాలు" అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ మరియు వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితియ్య మరియు తృతీయ స్థానాలు వచ్చిన విద్యార్థులకు బహుమతులను అందచేసినారు. ఈ కార్యక్రమము లో ఎన్ఎస్ఎస్ పి.ఓ. సతీష్ చంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.జీవన్, లైబ్రేరియన్ ఎన్ శరత్ కుమార్ పాల్గొన్నారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డా. సుగుణ, అకాడమిక్ డైరెక్టర్ డా. బిఈవిఎల్ నాయుడు లు అభినందనలు తెలియ చేసినారు.

# వైకాపా ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం

**-నేటి నుంచి 45 రోజులు విస్తృత కార్యక్రమం.. కోటి సంతకాల సేకరణ పోస్టర్ను ఆవిష్కరించిన: పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను**






**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** వైకాపా ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం, వైద్య విద్య నేటి నుంచి 45 రోజులు విస్తృత కార్యక్రమం గ్రామ వార్డు స్థాయిలో రచ్చబండ కార్యక్రమం ద్వారా చంద్రబాబు కుట్రలు మోపాలని ప్రజలకు బహిర్గతం ప్రజలు ప్రజా సంఘాలతో కలిసి అక్టోబర్ 28న నియోజకవర్గం, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీ కోటి సంతకాల సేకరణ పోస్టర్ను ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం, వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుడితే, ప్రైవేటీకరణ ద్వారా వాటిని సీఎం చంద్రబాబు పేదలకు దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా 175 నియోజకవర్గాల్లో శుక్రవారం నుంచి ప్రజలు ప్రజా సంఘాలతో కలిసి వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు నియోజకవర్గం నుంచి గ్రామ స్థాయి వరకూ ప్రజా ఉద్యమం చేపడుతుందని, అందులో భాగంగా శుక్రవారం నుంచి కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలు మొదలవుతాయని, సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండలో నాయకులు పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. అక్టోబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో, నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీ చేపట్టి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తారు. నవంబర్ 23న జిల్లా కేంద్రాల నుంచి సేకరించిన సంతకాల పత్రాలను కేంద్ర కార్యాలయానికి పంపిస్తారు. నవంబర్ 24న ఈ పత్రాలు కేంద్ర కార్యాలయానికి చేరుకుంటాయి. అనంతరం పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ నేతృత్వంలో గవర్నర్ కు కోటి సంతకాలను సమర్పిస్తాం. పార్టీ మాత్రమే కాకుండా, పౌరసమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మేధావి వర్గాలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు సంతకాల సేకరణలో పాల్గొనాలని కోరుతున్నాం. ఆరోగ్యశ్రీని కూడా నిర్వీర్యం చేయడాన్ని చూస్తే, చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలు తారస్థాయికి చేరాయని అర్థం అవుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మట్ట జాన్ విక్టర్, నితీష్ చంద్ర, చుండూరి శేఖర్, గొళ్ళ రామకృష్ణ, చింతల భాస్కర్, కందుల నాగరాజు, తోట నాగరాజు, దేసిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రంగారెడ్డి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చింతాడ నాగుర్, బోయిన సోమశేఖర్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, మాదాసు వెంకటలక్ష్మి, మేదేపల్లి ప్రసాద్, అబ్రహం, పుల్లేటికుర్తి కృష్ణారావు, సుందర్ రావు, రమణ కుమార్, పొదిలి సత్యనారాయణ, కొర్నిపాటి గణపతి, బొడ్డు నాగేశ్వరరావు, గురుపర్తి ఫణేశ్వరరావు, దుడ్డు చిన్న, గుదే రవి, కొడాలి శివ, సమోసాల నాని, తోట సాయి, షేక్ సయ్యద్, బాజీ, షమ్మీ, తాజుద్దీన్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రతా ప్రమాణాలు పాటించని ఆర్.ఓ. ప్లాంట్స్‌పై చర్యలు -మున్సిపల్ కమీషనర్ మనోహర్

**గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘంలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ ప్రయివేట్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్స్ ఇన్చార్జిలతో మీటింగ్ నిర్వహించారు. ఇటీవల విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో డయేరియా కేసులు నమోదు అవ్వడం జరిగినది. దీనికి కారణం ఆర్వో వాటర్ ప్లాంట్స్ లో వాటర్ కంటామినేషన్ జరిగి ఆ ప్లాంట్లలో వాటర్ కొనుగోలు చేసిన ప్రజలు డయేరియా బారిన పడ్డారని రిపోర్టు వచ్చింది. ఈ క్రమంలో ఈరోజు అన్ని వాటర్ ప్లాంట్స్ శుభ్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించవలసిందిగా తెలియజేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా శుభ్రత ప్రమాణాలను పాటించని ఆర్.ఓ. వాటర్ ప్లాంట్స్ ను క్లోజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అన్ని వాటర్ ప్లాంట్స్ నుండి శాంపుల్స్ కలెక్ట్ చేసి గుంటూరు లాబ్ కు పంపించడం జరుగుతుందని, రిపోర్టులు రాగానే ఏమైనా లోపాలు ఉన్న ఎడల సంబంధిత ప్లాంట్లకు వెంటనే నోటీసులు ఇచ్చి ప్లాంట్స్ ను క్లోజ్ చేసే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. తదుపరి శానిటేషన్ అండ్



ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు మరియు ఎమినిటీస్ సెక్రటరీలకు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, బ్లాక్డ్ కల్వర్ట్లు, టాప్ కనెక్షన్ రెగ్యులరైజేషన్ గురించి రివ్యూ తీసుకొని తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ మీటింగ్ నందు అసిస్టెంట్ కమీషనర్, మున్సిపల్ ఇంజనీర్, డి.ఈ.లు, ఏ.ఈ.లు మరియు శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



డా॥ నాగేంద్రనాథ్ తనయుడు చరణ్ సౌజన్యం తో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారు నందివాడ మండలం లోని విద్యార్థులకు సుమారు 40,000 విలువ గల సబ్బులు (సోప్స్) పంపిణీ చేశారు, క్లబ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, సెక్రటరీ కిరణ్, ఇతర రోటేరియన్స్, ప్రధానోపాధ్యాయులు మాధవ కుమార్, రవి కుమార్ లు ఎమ్మీఓ శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :**

# అరుదైన శాస్త్ర చికిత్స



**తిరువూరు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** జయ కృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ పిన్నమల్లి నాగేశ్వరావు గారి ఆధ్వర్యంలో సీనియర్ అనుభవికులైన వైద్యులచే అరుదైన శాస్త్ర చికిత్స యువకుడి శరీరమును గాలి బ్లాడర్ లో పెద్దరాయి లాప్రోస్కోప్ ద్వారా ఆపరేషన్ చేసి తొలగించారు డాక్టర్ నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ మా వద్ద అన్ని రకముల వైద్య సేవలు అందించబడతాయి ముఖ్యంగా లాప్రోస్కోప్ ద్వారా ఆపరేషన్లు చేయబడును 24 గంటల వైద్య సేవలు నేను అందుబాటులో ఉంటాను పేషంట్ భద్రతే మా ముఖ్యం

# మధ్యప్రదేశ్ ట్రావెల్ మార్ట్ 2025 మధ్యప్రదేశ్‌లో జరగనున్న పర్యాటక మహాకుంభ్

● మధ్యప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తారు - రాష్ట్ర మంత్రి లోధి
● అక్టోబర్ 11 నుండి 13 వరకు భోపాల్‌లో మధ్యప్రదేశ్ పర్యాటక బోర్డు ఒక కార్యక్రమాన్ని నిర్వహించనుంది



**భోపాల్, అక్టోబర్ 10(Vartha Prabha):** %మధ్యప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా స్థాపించే లక్ష్యంతో, ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ నాయకత్వంలో, మధ్యప్రదేశ్ ట్రావెల్ మార్ట్ (ఎంపీటీఎం) 2025 అక్టోబర్ 11 నుండి 13, 2025 వరకు భోపాల్‌లోని కుషాభావు ఠాక్రే అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమం దేశీయ మరియు అంతర్జాతీయ కొనుగోలుదారులు, విక్రేతలు, ట్రావెల్ ఏజెంట్లు, చలనచిత్ర ప్రతినిధులు మరియు పర్యాటక పరిశ్రమలోని అన్ని వాటాదారులను ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. మధ్యప్రదేశ్ పర్యాటక బోర్డు నిర్వహించే ఈ మూడు రోజుల కార్యక్రమంలో 27 దేశాల నుండి 80 మందికి పైగా విదేశీ టూర్ ఆపరేటర్లు, 150 మంది దేశీయ టూర్ ఆపరేటర్లు, 355 మంది విక్రేతలు, చలనచిత్ర ప్రతినిధులు మరియు మీడియాతో సహా 700 మందికి పైగా పాల్గొంటారు. ఇది భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్ర స్థాయి ట్రావెల్ మార్ట్ అవుతుంది, ఇది మధ్యప్రదేశ్‌ను "ఇన్‌క్రెడిబుల్ ఇండియా హృదయం"గా ప్రపంచ వేదికపై ప్రదర్శిస్తుంది. పర్యాటక, సంస్కృతి, మతపరమైన దేవాదాయ మరియు దేవాదాయ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) ధర్మేంద్ర భావ్ సింగ్ లోధి మాట్లాడుతూ, ఇది "ఎఫ్ఐసిసిఐ" సహకారంతో నిర్వహించబడే దేశంలోనే అతిపెద్ద రాష్ట్ర స్థాయి ట్రావెల్ మార్ట్‌లలో ఒకటి అవుతుందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని హోటళ్ల యజమానులు, ట్రావెల్ మరియు టూర్ ఆపరేటర్లు, హోమ్‌స్టే ఆపరేటర్లు మరియు పర్యాటక వాటాదారులను, విక్రేతలు అని పిలుస్తారు, ప్రముఖ విదేశీ మరియు దేశీయ హోటళ్ల యజమానులు, ట్రావెల్ మరియు టూర్ ఆపరేటర్లు, కొనుగోలుదారులు అని పిలుస్తారు. ఇది మధ్యప్రదేశ్‌లో పర్యాటకుల రాకను పెంచడమే కాకుండా పర్యాటక రంగంలో ఆర్థిక వృద్ధికి తలుపులు తెరుస్తుంది, స్థానిక ఉపాధిని పెంచుతుంది. ఈ కార్యక్రమం పర్యాటకం, ఆతిథ్యం, ??సినిమా, వివాహం మరియు "ఎం ఐ సి ఈ" రంగాలలో పెట్టుబడి, భాగస్వామ్యాలు మరియు సహకారాలకు అవకాశాలను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో 3,000 కంటే ఎక్కువ బి 2 బి సమావేశాలు జరుగుతాయి, ఇది ఇప్పటివరకు మధ్యప్రదేశ్ పర్యాటక రంగంలో జరిగిన అతిపెద్ద వ్యాపార పరస్పర చర్య. అదనంగా, పర్యాటకం మరియు చలనచిత్ర పరిశ్రమలకు సంబంధించిన అంతర్జాతీయ సమావేశాలు మరియు రౌండ్ టేబుల్ సెషన్‌లు ఉంటాయి, రాష్ట్ర ప్రభుత్వాలు (జి2బి) మరియు వివాహ మరియు కార్పొరేట్ నిర్వాహకులతో (జి2బి) నేపథ్య చర్చలు ఉంటాయి. పర్యాటక మంత్రిత్వ శాఖ మరియు వివిధ రాష్ట్రాల పర్యాటక శాఖల సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**ప్రపంచ వేదికపై మధ్యప్రదేశ్ పర్యాటకాన్ని స్థాపించే దిశగా ఒక ప్రధాన అడుగు..** మధ్యప్రదేశ్ ట్రావెల్ మార్ట్ 2025 ద్వారా, రాష్ట్రం దాని గొప్ప పర్యాటక ఉత్పత్తులను – వారసత్వం, వన్యప్రాణులు, గ్రామీణ సంస్కృతి, హస్తకళలు, ఆహారం మరియు చలనచిత్ర పర్యాటకాన్ని – ఒకే వేదికపై ప్రదర్శిస్తుందని పర్యాటక, సంస్కృతి, హోం వ్యవహారాలు, మతపరమైన ట్రస్టులు మరియు ఎండోమెంట్‌ల అదనపు ప్రధాన కార్యదర్శి శివ శేఖర్ శుక్లా పేర్కొన్నారు. గోండ్ కళ మరియు చందేరి చీరల ప్రత్యక్ష ప్రదర్శనలతో పాటు, రాష్ట్ర చేనేత మరియు హస్తకళ ఉత్పత్తులను ప్రదర్శించే 120 కి పైగా స్టాళ్లు ఏర్పాటు చేయబడతాయి. స్టేక్‌హోల్డర్ స్టాళ్లు కూడా చేర్చబడతాయి. పెట్టుబడి ప్రమోషన్, కొత్త పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు మరియు చలనచిత్ర విధానం కింద సహకార ప్రకటనలు కూడా చేయబడతాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు ప్రఖ్యాత నృత్య సమన్వయకర్త మైత్రేయి పహాడి దర్శకత్వంలో మధ్యప్రదేశ్ సహజ సౌందర్యం మరియు చారిత్రక వారసత్వాన్ని ప్రదర్శించే 40 నిమిషాల సమూహ నృత్య ప్రదర్శన మరియు రాష్ట్ర సంగీత గుర్తింపుకు చిహ్నంగా ఉన్న మైహార్ బ్యాండ్ ప్రత్యేక ప్రదర్శన ఉన్నాయి. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వం మరియు గిరిజన సంప్రదాయాలను పరిచయం చేయడానికి జానపద మరియు గిరిజన నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడతాయి. స్థానిక వంటకాలు మరియు సాంప్రదాయ జానపద సంస్కృతి ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహపరుస్తాయి. ముఖ్యమంత్రితో పెట్టుబడిదారుల చర్చ మరియు కీలక సెషన్ ఈ కార్యక్రమంలో, ముఖ్యమంత్రి డాక్టర్ యాదవ్ తో వన్-ఆన్-వన్ పెట్టుబడిదారుల సెషన్‌లు జరుగుతాయి. పర్యాటక సామర్థ్యంపై కూడా ప్యానెల్ చర్చలు దృష్టి సారిస్తాయి, రెండు కీలక సెషన్‌లు హైలైట్‌గా ఉంటాయి. మొదటి సెషన్, "మధ్యప్రదేశ్: ఫ్రమ్ హిడెన్ జెమ్ టు గ్లోబల్ ఐకాన్", రాష్ట్ర వారసత్వం, వన్యప్రాణులు, పర్యావరణ పర్యాటకం మరియు పండుగలపై దృష్టి పెడుతుంది. రెండవ సెషన్, "మధ్యప్రదేశ్‌లో చలనచిత్ర రంగం యొక్క భవిష్యత్తు: రీల్ నుండి నిజమైన వృద్ధి వరకు", చలనచిత్ర నిర్మాణం మరియు చలనచిత్ర ఆధారిత పర్యాటక అవకాశాలను చర్చిస్తుంది. రెండు సెషన్‌లలో భారతదేశం మరియు విదేశాల నుండి నిపుణులు, పెట్టుబడిదారులు మరియు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొంటారు.

**మధ్యప్రదేశ్ పర్యాటక రంగం ప్రభావం మరియు భవిష్యత్తు..** మధ్యప్రదేశ్ ట్రావెల్ మార్ట్ 2025 రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడులకు మరియు పర్యాటకం, సినిమా, వివాహం మరియు బాధ్యతాయుతమైన పర్యాటక రంగాలలో భాగస్వామ్యాలకు కేంద్రంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం ద్వారా, రాష్ట్ర బ్రాండ్ గుర్తింపు ప్రపంచవ్యాప్తంగా 27 అంతర్జాతీయ మార్కెట్లకు చేరుకుంటుంది. ఈ కార్యక్రమం పర్యాటక రంగంలో కొత్త అవకాశాలు, పెట్టుబడులు మరియు సహకారాలకు ద్వారాలు తెరుస్తుంది. ఎంపీటీఎం 2025 "పర్యాటకంలో ప్రపంచ చిహ్నం"గా మధ్యప్రదేశ్ గుర్తింపును స్థాపించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిరూపించబడుతుంది.

# స్టాల్ ఇన్ మాల్‌తో గ్రామీణ హస్తకళాకారులకు చేయూత

● స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం ● పట్టణ ప్రాంత ప్రజల అభిరుచులకు తగ్గట్లు అందుబాటులో ఉత్సత్తులు ● జనవరి 9 వరకు స్టాల్ ఇన్ మాల్ ద్వారా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు ● నగర ప్రజలు హస్తకళాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలి
● నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎం బెహ్రా







**విజయవాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులకు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలనే లక్ష్యంతో ప్రైవేటు షాపింగ్ మాల్స్‌లోనూ స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) ఎంఎం బెహ్రా అన్నారు. నాబార్డ్ ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పీవీపీ మాల్‌లో ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను శుక్రవారం నాబార్డ్ నాబార్డ్ డీజీఎం ఎంఎం బెహ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి, వారి జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు కళాత్మక సంపదను భావితరాలకు అందజేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన చేనేత వస్త్రాలు, జ్యూట్ బ్యాగులు, కలంకారి వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, ముత్యాల దండలు వంటి ప్రదర్శన, అమ్మకాలు వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకోవడంతో మంచి సత్ఫలితాల నిచ్చాయన్నారు. ప్రస్తుతం ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శన జనవరి 9 వరకు ఉంటుందని.. మన రాష్ట్రంతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి కూడా కళాకారులు తమ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతారన్నారు. పీవీపీ మాల్‌లో ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను తిలకించి స్వయం సహాయక బృందాల మహిళల ఆర్థిక పురోగతికి చేస్తున్న ప్రయత్నంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంఎం బెహ్రా కోరారు. నేస్తం సంస్థ సీఈవో వి.సురేష్ మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో విశాఖపట్నం, విజయవాడ పట్టణాలలో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, ఒక్కో ప్రదర్శన 90 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. హస్తకళాకారులు, చేతివృత్తిదారులకు 15 రోజులపాటు ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంత ప్రజలకు గ్రామీణ హస్తకళారూపాలను తయారీ ధరలకే అందించాలనే లక్ష్యంతో పాటు కళాకారులకు మరింత ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాబార్డ్ అసిస్టెంట్ మేనేజర్ కల్లేష్, నేస్తం స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, గ్రామీణ హస్తకళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ పర్యటన విజయవంతం చేయండి



**ప్రత్తిపాడు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరెపి ఈశ్వర్ కాకినాడ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కుమ్మరి శాలివాన సంఘం అధ్యక్షుడు పసలపూడి ప్రసాద్ రావు కోరారు.శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేషన్ చైర్మన్ హోదాలో ఈశ్వర్ తొలిసారిగా ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లాలోని పర్యటించనున్నారని చెప్పారు.11వ తేదీ కాకినాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు ఈశ్వర్ చేరుకుంటారని అనంతరం ఆయనకు సంగీయులు ఘన స్వాగతం పలికి చిరు సత్కారం నిర్వహించిన అనంతరం జగ్గంపేట,పెద్దాపురం నియోజకవర్గం లలో పర్యటిస్తారనితెలిపారు. 12వ తేదీన కాకినాడ రూరల్, కాకినాడ టౌన్ లో పర్యటన అనంతరం పెనుమర్తి లోకార్పొరేషన్ డైరెక్టర్ బీమా బత్తుల సత్యనారాయణ అభినందన సభ అనంతరం కాకినాడ జగన్నాధపురం కమ్యూనిటీ హాల్లోఆత్మీయ సమావేశంలో ఈశ్వర్ పాల్గొంటారని తెలిపారు.13వ తేదీన పిఠాపురం, ప్రత్తిపాడు నియోజవర్గంలు,14వ తేదీన తుని నియోజవర్గంలోనూ ఆయన పర్యటించి కుమ్మరి వృత్తిదారుల సమస్యలు తెలుసుకోవడంతోపాటు, ఆత్మీయ సమావేశాలలో పాల్గొంటారని తెలిపారు.ఈ పర్యటనల ను కుమ్మరి శాలివాహన సంఘ సభ్యులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు పసలపూడి ప్రసాదరావు కోరారు.

# 'స్కిల్ డెవలప్మెంట్' అధికారులు తీరు పై ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అగ్రహం

**-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**



**కాకినాడ,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కిల్ డెవలప్మెంట్ స్కీం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షాన్మోహన్ నేతృత్వంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశంలో శాఖల వారీగా జరిగిన చర్చ లో భాగంగా జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ ప్రగతిపై వాడి వేడి చర్చి జరిగింది. ఇందులో భాగంగా ఈ పథకం ద్వారా ఎంతమంది నిరుద్యోగులు శిక్షణ పొందారు, ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నించగా సంబంధిత అధికారులు పొంతనలేని సమాచారం ఇవ్వడంతో ఎంపీ ఉదయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా లో 7 స్కిల్ హబ్ సెంటర్ల ద్వారా 2023-24 లో 886 మంది శిక్షణ పొందితే 396 మందికి,2024-25 లో 631 మంది శిక్షణ పొందితే కేవలం 201 మంది మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పించడంపై అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ స్కీమ్ ద్వారా కోట్లాది రూపాయలకు ఖర్చు చేస్తుంటే అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను సైతం ప్రజా ప్రతినిధులకు చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హెచ్చరించారు. అలాగే కాకినాడ జిల్లాలో ఉన్న షిప్ బిల్డింగ్ యూనిట్, ఆయిల్ కంపెనీలు, ఇతర కర్మాగారాలను అధికారులు సందర్శించి ఏఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయో స్టడీ చేసి ఆ దిశగా నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇస్తే ఉపాధి అవకాశాలు సులభంగా పొందే అవకాశం ఉంటుందని ఆ దిశగా అధికారులు ప్రయత్నాలు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిసిన మాజీ ఎంపీపీ వేగినేటి



**పెనుగంచిప్రోలు, అక్టోబరు 10 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగంలో 73, 74 సవరణ లతో అమల్లోకి వచ్చిన పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు చేయాలని , దీని ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పెనుగంచిప్రోలు మండల పూర్వపు మండల పరిషత్ అధ్యక్షులు, ఎన్ ఎస్ పి మాజీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వేగినటి గోపాలకృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సీఎం చంద్రబాబును తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు గౌరవ తొండపు దశరథ జనార్ధన్ తో కలిసి ముఖ్యమంత్రి ని ప్రత్యేకంగా కలిశారు. ఆయనకు వినతిపత్రం అందజేశారు. గోపాల కృష్ణమూర్తి రచించిన పంచాయతీరాజ్ గతం –, వర్తమానం-భవిష్యత్తు పుస్తకాన్ని సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల్లో 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా మూడంచల వ్యవస్థను తొలగించి ఐదు అంచల వ్యవస్థను తీసుకురావడం వల్ల పంచాయతీరాజ్ వ్యవస్థ లోప భూయిష్టంగా మారిందని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ వ్యవస్థలో అదనంగా జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు వచ్చారు. జడ్పిటిసిలు, ఎంపీటీసీలు జిల్లా పరిషత్, మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు హాజరు కావడం మినహా వీరికి ఎటువంటి అధికారాలు ఉండట్లేదు. దీంతో వీరికి విలువ లేకుండా పోతుంది. అదేవిధంగా మండల పరిషత్ లో సర్పంచులకు, జిల్లా పరిషత్ లో జడ్పిటిసి లకు ప్రాధాన్యత లేకుండా పోయింది. ఈ వ్యవస్థ ను రద్దుచేసి గతంలో ఉన్న మూడంచల వ్యవస్థను తీసుకురావాలని సీఎం ను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. దీనివల్ల మండల పరిషత్తుల్లో సర్పంచులకు, జిల్లా పరిషత్ లో ఎంపీపీలకు సభ్యులుగా ఉంటారని వివరించారు. తద్వారా సర్పంచులు, ఎంపీపీలు గ్రామ మండల అభివృద్ధికి కృషి చేసే అవకాశం ఉంటుంది. వీరికి పంచాయతీరాజ్ వ్యవస్థ పై పూర్తి అధికారంతో పాటు పట్టు ఉండటం వలన మండల గ్రామాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. సీఎం చంద్రబాబు సానుకూల స్పందన, ఈ విషయాన్ని పరిశీలించిన సీఎం సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులకు వెంటనే ఈ విషయాన్ని పరిశీలించాలని ఆదేశించారు..

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ లో భాగంగా అవగాహన సదస్సు




**పెనుగంచిప్రోలు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ లో భాగంగా అవగాహన సదస్సు పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ నందు జరిగింది ఈ సదస్సులో ఎస్ ములా స్వామి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ విజయవాడ , పి దుర్గాప్రసాద్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ఆఫీసర్ విజయవాడ ,సిహెచ్ రమేష్ బాబు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీఎస్టీ విజయవాడ , ఎంపీడీవో జి శ్రీను ఏవో కె సిద్ధారెడ్డి ఏవో డిప్యూటీ ఎంపీడీవో కె వీ.సుబ్బారావు మరియు పంచాయితీ కార్యదర్శులు, మండల హెడ్ క్వార్టర్ నందు ఉన్న వెల్డర్స్ వి మల్లికార్జున్ హార్డ్వేర్ అండ్ ఎలక్ట్రానిక్స్ ,ఎం రామకృష్ణ ఐరన్ అండ్ హార్డ్వేర్ ఎలక్ట్రానిక్స్ ,కే రవి కుమార్ ఆర్కే ఎంటర్ప్రైజెస్ ప్రొవైడ్ లిమిటెడ్, రమేష్ ఎస్ ఎల్ టి ఫర్నిచర్ అండ్ హార్డ్వేర్ ఎలక్ట్రానిక్స్ , కే కోటేశ్వరరావు హార్డ్వేర్ అండ్ ఎలక్ట్రానిక్స్,సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ సదస్సులో పాల్గొన్నారు...

# ఉత్తమ సమాజాన్ని నెలకొల్పటంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



**కృత్తివెను,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** ఉత్తమ సమాజాన్ని నెలకొల్పడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఎండపల్లి సర్పంచ్ పిన్నింటి ప్రభు ప్రసాద్ అన్నారు. 9 సంవత్సరాలుగా గాంధీనగరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి బదిలీపై వెళుతున్న శ్రీ విజయను సర్పంచ్ ప్రభు ప్రసాద్, భారతీయ జనతా పార్టీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు, శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త దాసరి శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు ఘనంగా శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అన్నారు పెద్దలు, తల్లిదండ్రుల తర్వాత గురువుల పాత్ర కీలకమని విద్యార్థులకు ఉత్తమైన విద్య బోధించడం పట్ల, ఉత్తమమైన సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కన్నా సుబ్బయ్య, పిన్నింటి పూర్ణచంద్రరావు,ప్రత్తి రాము, రాంబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

**కర్నూలు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** స్టార్ యూనియన్ డాయి ఇచీ లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్‌యూడీ లైఫ్) సంస్థ, "ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్" అనే కొత్త ఫండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ఎస్‌యూడీ లైఫ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ ప్రాశాంత్ శర్మ మాట్లాడుతూ ఈ ఫండ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ను అనుసరిస్తుందని, ఇది భారతదేశంలోని స్థిరమైన, మార్కెట్‌ను మించిన పనితీరు చూపే కంపెనీలను గుర్తించడానికి రూపొందించిన స్మార్ట్ బీటా బెంచ్‌మార్క్ గా నిలుస్తుందని చెప్పారు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) అక్టోబర్ 6, 2025 నుండి అక్టోబర్ 24, 2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ఇండెక్స్‌లో భారతదేశంలోని అతి పెద్ద, అత్యంత లిక్విడ్ కంపెనీలలోంచి ఎంపికైన టాప్ 50 స్టాక్స్ ఉంటాయని, ఇవి తమ ఆల్ఫా స్కోర్ ఆధారంగా ఎంపిక అవుతాయన్నారు. అంటే మార్కెట్ రిస్క్‌ను సర్దుబాటు చేసిన తర్వాత కూడా మార్కెట్‌ను మించే రాబడులు అందించే సామర్థ్యాన్ని సూచిస్తుందని, ప్రతి స్టాక్ యొక్క ఇండెక్స్ వెయిటేజ్ దాని ఆల్ఫా స్కోర్ ప్రకారం నిర్ణయించబడుతుందన్నారు. "ఈ ఫండ్ ద్వారా ఇన్వెస్టర్లకు ఈక్విటీల్లో మరింత ఆలోచనాత్మక పెట్టుబడి అవకాశాన్ని అందిస్తున్నాం అన్నారు. మార్కెట్ పరిమాణాన్ని మాత్రమే కాకుండా, నిరంతరంగా మెరుగైన రాబడులు ఇచ్చిన కంపెనీల పనితీరుపై దృష్టి సారించడం దీని లక్ష్యం అని చెప్పారు. పద్ధతిగా పెట్టుబడి పెట్టడం, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ఇదే ఈ ఫండ్ సూత్రం అని, యూఎల్ఐపీ ఛార్జీలపై సున్నా శాతం జీఎస్టీ మినహాయింపు కారణంగా, పాలసీదారులు ఇప్పుడు మరింత సామర్థ్యంతోపాటు ఎక్కువ లాభ అవకాశాలను పొందగలరన్నారు" ఇండెక్స్ ప్రతి త్రైమాసికం రీబ్యాలెన్స్ అవుతుంది, మార్కెట్ పరిణామాలకు తక్షణ స్పందన ఇవ్వగలదిగా ఉంటుందన్నారు. ఎస్‌యూడీ లైఫ్ నిఫ్టీ ఆల్ఫా 50 ఇండెక్స్ ఫండ్ రంగాల పరిమితులు లేని వ్యూహంతో, స్థిరమైన ఆల్ఫా సాధన మరియు సమతుల్య రిస్క్ రిటర్న్ సంతులనం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మిడ్‌క్యాప్ ధోరణి మరియు హై ఆల్ఫా స్టాక్స్ పై దృష్టితో ఉన్న ఈ ఫండ్, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే పాలసీదారులకు అనువైనది అని చెప్పారు.

# సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

● విశ్రాంత రవాణా శాఖ అధికారి చిన్నారావు. ● తన కుమారుడు వెంకట రమణ జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు.



**ప్రత్తిపాడు,అక్టోబరు 10 (వార్తాప్రభ) :** సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రవాణా శాఖ విశ్రాంత అధికారి మిద్దెం చిన్నారావు చెప్పారు. ప్రత్తిపాడులో తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం నిర్మించిన షెల్టర్ వద్ద ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఘన నివాళులు అర్పించి చిన్నారావు సతీమణి మిద్దెం లక్ష్మి,కుమార్తె వీర వెంకటలక్ష్మి,అల్లుడు విద్యా సాగర్,కుటుంబ సభ్యులు పద్మ,అభి,కుట్టి, అప్పికొండ వీరబాబు తదితరులు వృద్ధులకు,వికలాంగులకు, బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో సేవ చేయడమే లక్ష్యంగా మిద్దెం చిన్నారావు చారిటబుల్ ట్రస్ట్ (ఎంసిఆర్ ఫౌండేషన్) స్థాపించడం జరిగిందని తెలిపారు.వృత్తి రీత్యా కాకినాడలో స్థిరపడిన తాను పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామానికి ఏదొక సేవ చేయాలనే సదుద్దేశంతో ప్రత్తిపాడుకి తరలివచ్చినట్లు చెప్పారు.తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు నిరాశ్రయులకి పలు సేవా కార్యక్రమాలు తమ ట్రస్ట్ తరుపున అందించడం జరుగుతుందన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188